ఈనాడు పల్నాడు
ఆదివారం సెప్టెంబరు 29, 2024

సమాజ చైతన్యానికి జాషువా కృషి


నివాళి అర్పిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

సమాజంలో చైతన్యానికి గుర్రం జాషువా చేసిన కృషి చిరస్మరణీయమని కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. జాషువా జయంత్యుత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో శనివారం ఆయన చిత్రపటానికి కలెక్టర్ సహా అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సాహిత్యంపై మక్కువతో జాషువా పలు రచనలు చేశారన్నారు. డీఆర్వో వినాయకం, సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఓబుల్‌నాయుడు తదితరులున్నారు. – న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

క్రీడాకారులు దేశ ప్రతిష్ఠ పెంచాలి

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీవీ

వినుకొండ రూరల్: ప్రతి క్రీడాకారుడు రాష్ట్ర, దేశస్థాయిలో విజయాలు సాధించి దేశ ప్రతిష్ఠ పెంచాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. 68వ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ అండర్-17 బాల బాలికలకు వినుకొండ లయోలా పాఠశాలలో జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. రాష్ట్రస్థాయి క్రీడలకు వినుకొండ వేదికగా మారిందన్నారు. ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభతో జాతీయ పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. వినుకొండలో గత నెలలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ నిర్వహించారని, ఇప్పుడు ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 13 జిల్లాల నుంచి 520 మంది బాల బాలికలతో పాటు 52 మంది శిక్షకులు, మేనేజర్లు హాజరయ్యారు.


క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

చంద్రవంక బీభత్సానికి 60 ఏళ్లు

- ✦ నాడు మాచర్లను ముంచెత్తి వందల మందిని పొట్టన పెట్టుకున్న వాగు
- ✦ నేడు ఆక్రమణలతో కుంచించుకుపోయిన వైనం
- ✦ భారీ వరదలొస్తే పొంచి ఉన్న ప్రమాదం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట – న్యూస్‌టుడే, మాచర్ల (కారంపూడి)

అందరూ గాఢనిద్రలో ఉండగా అర్ధరాత్రి ఊరును ముంచెత్తింది.. ఎటుపోవాలో తెలియని పరిస్థితి.. ఇళ్లకు ఇళ్లు వరదలో కొట్టుకుపోయాయి.. వందలమంది గల్లంతయ్యారు.. పశువుల జాడలేదు.. సరిగ్గా 60 ఏళ్ల క్రితం మాచర్ల చంద్రవంకవాగు సృష్టించిన బీభత్సం వర్ణించలేనిది. 1964 సెప్టెంబరు 29న చంద్రవంక వాగుకు వరద పోటెత్తి మాచర్ల పట్టణాన్ని ముంచేసింది. ఇప్పుడు అదే వాగు ఆక్రమణలకు గురై మరింతగా కుంచించుకుపోయింది. సతీష్ అనే మాచర్ల సాహిత్యాభిమాని ఈ 60 ఏళ్ల కిందట వరద ఘటనను తాజాగా పుస్తక రూపంలోకి తీసుకొచ్చారు.

అప్పుడేం జరిగింది..?: మునుపెన్నడూ లేనిరీతిలో అప్పుడు భారీ వర్షం కురవడంతో మాచర్ల పట్టణం 10 గంటలపాటు 15 అడుగుల నీటితో నిండిపోయింది. వాగులు, చెరువులకు గండ్లు పడడంతో సమీప పంటపొలాలు మునిగిపోయాయి.


వాగు ప్రాంతంలో అక్రమంగా వెలిసిన ఇటుక బట్టీ


1964లో చంద్రవంక వాగు వరద ఉద్ధృతి (పాత చిత్రం)

మాచర్ల పట్టణానికి పొలిమేరలో ఉండే చంద్రవంక వాగుకు వరద రావడం.. మాచర్ల తాలుకాఫీసును ముంచెత్తింది. మాచర్ల గురజాల తాలుకాలలో సుమారు 50 చెరువులకు గండ్లు పడ్డాయి. మాచర్ల సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ఉండే దస్త్రాలు నీటమునిగాయి. అంతేగాకుండా వరదకు రైలు పట్టాలు చెల్లాచెదురయ్యాయి. ఇప్పుడున్న నెహ్రూనగర్‌ను ఒకప్పుడు వీరభద్రపురం అని పిలిచేవారు. వరదలకు ఈ ప్రాంతం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. తర్వాత అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. అనంతరం నుంచి నెహ్రూనగర్‌గా పిలవడం ప్రారంభించారు. అద్దాల మేడ అని పిలిచే భవనంలో వందలమంది ఎక్కి ప్రాణాలు దక్కించుకున్నారు.

✶ దుర్గి, వెల్దుర్తి మండలాల్లో చిన్నవాగులు ఏకమై మాచర్లలో చంద్రవంకవాగుగా మారి ఎత్తిపోతల జలపాతంలో కలిసి అక్కడ నుంచి కృష్ణానదిలో కలుస్తుంది. ఈ వాగుకు 2007లో కూడా భారీ వరద వచ్చింది. అయితే ప్రాణనష్టం లేదు. 1964 నాటి వరదలకు గుర్తుగా వీరభద్ర ఆలయంలో శాసనం ఉంది.

ప్రస్తుతం ఆక్రమణలకు గురై..

నేడు అదే చంద్రవంక వాగు పూర్తిగా ఆక్రమణలతో కుంచించుకుపోయింది. పట్టణం మధ్యగుండా ఇప్పుడు ప్రవహిస్తోంది. ఒకప్పుడు పొలిమేరలో ఉండేది. చుట్టుపక్కల పట్టణం విస్తరించడంతో మధ్యలో వాగు ఉన్నట్లు ప్రస్తుత తరానికి అర్థమవుతోంది. ఆక్రమణదారులు వాగును పూర్తిగా నాశనం చేశారు. చదును చేసుకుంటూ పోయి ఇటుకబట్టీలు ఏర్పాటు చేసుకున్నారు. వాగు పొడవునా పదుల సంఖ్యలో ఇటుకబట్టీలు వెలిశాయి. 100 అడుగుల వెడల్పు ఉండే వాగు నేడు 30 అడుగులకు తగ్గిపోయింది. ఒకవేళ అదే వరద భవిష్యత్తులో వస్తే ఆ నష్టం రెండింతలు ఉండే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు.

యాత్రికులు కొట్టుకుపోయారు



వరదనాటికి నాకు 20 ఏళ్లు. మా నాన్న గ్రామ కరణం. వరద కారణంగా 38 మంది చనిపోయారని ప్రభుత్వం ప్రకటించినా అనధికారికంగా 200 మందికిపైగానే చనిపోయారు. చెన్నకేశవస్వామి ఆలయాన్ని చూడడానికి వచ్చిన యాత్రికులు, యాచకులు కొట్టుకుపోయారు. **- శీతిరాజు రమణారావు, మాచర్ల**

ఇంటిపైకి ఎక్కి బతికిబయటపడ్డాం



వరదనాటికి నాకు 21 ఏళ్లు. ఆ సంవత్సరమే కొత్తగా ఇల్లు కట్టుకున్నాం. మేడ కావడంతో 40 మంది వరకూ మా ఇంటిపైకి ఎక్కి ప్రాణాలతో భయంభయంగా గడిపాం. రోజంతా అలానే ఉండిపోయాం. మా కళ్లముందే చాలా ఇళ్లు కూలిపోయాయి. ఇల్లు సగం వరకూ వరద చేరింది. తర్వాత రోజు తగ్గడంతో ఊపిరిపీల్చుకున్నాం.
- షేక్ చత్తూ సాహెబ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్

ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి చర్యలు: కలెక్టర్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకించి ప్రజాసమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. ఈసందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి ఆయా వర్గాల ప్రజలు వచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 21 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని ప్రత్యేకంగా నెలలో నాలుగో శనివారం అర్జీలు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఆర్వో వినాయకం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుండె గూటిలో అలజడులెన్నో!

❖ సత్తెనపల్లికి చెందిన మిఠాయి వ్యాపారి(38) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. పైకి ఆరోగ్యవంతుడిలా కనిపించే అతడి హృదయం బలహీనంగా మారుతున్నా పట్టించుకోలేదు. గుండెనొప్పి వస్తే గ్యాస్ సమస్య అని నిర్లక్ష్యం చేస్తూ వచ్చాడు. చివరకు గుండె ఆగి మృతి చెందాడు.

❖ నరసరావుపేటకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి గుండెలో నొప్పి వచ్చింది. గ్యాస్ అని నిర్లక్ష్యం చేసినా అది తీవ్రతరం కావడంతో వెంటనే అప్రమత్తమై ఆసుపత్రికి వెళ్లి స్టెమీ ప్రథమ చికిత్స అందుకున్నాడు. వైద్యుల జాగ్రత్తలు పాటించి ప్రమాదం తప్పించుకున్నాడు.

- ❖ హృదయ సంబంధిత సమస్యలకు ప్రభుత్వాసుపత్రుల్లో ప్రాథమిక చికిత్స
- ❖ జీరో అవర్‌లో వైద్యసేవలతో మేలు
- ❖ నేడు ప్రపంచ గుండె దినోత్సవం



న్యూస్‌టుడే, సత్తెనపల్లి

గుండె సంబంధిత సమస్యలతో బాధపడేవారికి జీరోఅవర్‌లో ప్రథమ చికిత్స అందిస్తే మరణముప్పు నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. కార్డియాలజిస్టులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా స్టెమీ సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. గుండె సంబంధిత సమస్యలుంటే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్తే పరీక్షచేసి గుండెపోటుగా గుర్తిస్తే ఇంజక్షన్ ఇస్తారు.

❖ జిల్లాలో నరసరావుపేటతోపాటు సత్తెనపల్లి, చిలకలూరిపేట ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలు, వినుకొండ, మాచర్ల, అమరావతి, పెదకూరపాడు, ఈపూరు, వీపీ సౌత్, గురజాల సామాజిక వైద్యశాలల్లో స్టెమీ సేవల్ని అందుబాటులోకి తెచ్చారు. గుండె సంబంధ ప్రాథమిక చికిత్స ఈ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంది. పైసా ఖర్చు లేకుండా వీటిలో సేవలందుకోవచ్చు. క్రమంగా పీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు కూడా స్టెమీ సేవల్ని చేరువచేస్తే గుండెపోటు మరణాల సంఖ్యను చాలావరకు తగ్గించవచ్చు.

❖ జిల్లాలోని చాలా ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లోనూ గుండె వైద్యసేవలు అందుబాటులో లేకపోవడంతో ఏ చిన్న గుండె సమస్య ఉన్నా గుంటూరుకు వెళ్లాల్సి వస్తోంది. గుండెపోటు బారి నుంచి ప్రాణాలు కాపాడుకోవాలంటే జీరోఅవర్ చికిత్స ముఖ్యమని వైద్య నిపుణులే చెబుతున్నారు. అలాంటి తరుణంలో గుండె వైద్యం స్థానికంగా అందుబాటులో ఉంటే హృదయం ఆగిపోకుండా కాపాడేందుకు అవకాశముంటుంది.

❖ గతంలో గుండెపోట్లు 45 ఏళ్లు పైబడిన వారిలో వచ్చేవి. ఇప్పుడు పిల్లల నుంచి పండు ముదుసలి వరకు గుండె సంబంధిత సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయి. చాలామంది అవగాహనలేక అవస్థలు పడుతున్నారు. సుమారు 1.5 శాతం నుంచి 2 శాతం మంది చిన్నారులు తల్లి గర్భం నుంచి బయటకు వచ్చేటప్పుడే గుండె రంధ్రాలతో వస్తున్నారు. వీరిలో ఎక్కువ మందికి వెంటనే శస్త్రచికిత్స అవసరం కాగా అవగాహన లేమి.. ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

❖ పొగతాగే అలవాటు యువతను గుండె జబ్బుల బారినపడేలా చేస్తుంది. ఇది వ్యసనంగామారి మద్యానికి అలవాటవ్వడంతో ఆ ప్రభావం గుండెపై చూపిస్తుంది.

❖ నెలకు 100 గ్రాముల ఉప్పు తీసుకుంటే ఇబ్బంది ఉండదు. కానీ మనం అరకిలో ఉప్పు తీసుకుంటున్నాం. అదే ముప్పుగా పరిణమిస్తోంది.

❖ నీతిఆయోగ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలి క్యాథల్యాబ్‌ను గుంటూరు సమగ్రాసుపత్రిలో ఏర్పాటు చేశారు. ఈ విభాగం 24 గంటలపాటు సేవలందిస్తుంది. అలాగే సాధారణ గుండె సంబంధిత వైద్యసేవలు కూడా జీజీహెచ్‌లో మెరుగయ్యాయి. వైద్య నిపుణులు ఈసీజీ, 2డీ ఏకో, ట్రెడ్‌మిల్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తున్నారు.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు..

గుండె జబ్బులకు ప్రధాన శత్రువు ఆరోగ్యంపై నిర్లక్ష్యమే అని గుంటూరు ప్రభుత్వాసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్ చెప్పారు. సమతుల ఆహారం తీసుకోకపోవడం, రోజులో కనీసం అరగంట నడవలేకపోవడం, మద్యపానం, ధూమపానం వ్యసనాలు హృద్రోగానికి కారణాలు అవుతున్నాయన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, చిరుతిళ్లు, సిగరెట్లుతాగే అలవాటు ఉంటే గుండె జబ్బుల ముప్పు తీవ్రంగా ఉంటుందన్నారు. జీవనశైలి, ఆహార అలవాట్లలో మార్పులతో గుండె ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చన్నారు. 35 ఏళ్లు పైబడిన వారు క్రమం తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకోవాలన్నారు.

'టెట్'కు పకడ్బందీ ఏర్పాట్లు

గుంటూరు: అక్టోబరు 3నుంచి 21 వరకు జరగనున్న ఏపీ టెట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్వో ఛాంబర్‌లో శనివారం టెట్ పరీక్షల నిర్వహణపై అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలిచ్చారు.

ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేయాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అక్టోబరు ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ చేపట్టాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం పింఛన్ల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒకటో తేదీన ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని తెలిపారు. అందుకు సంబంధించిన నగదు ముందుగానే బ్యాంకుల నుంచి తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు 30వ తేదీ రాత్రికి మండలాల్లో బస చేసి క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్, డీపీవో భాస్కరరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు ఉన్నారు.

'నల్సా హెల్ప్‌లైన్ ఉపయోగించుకోండి'

నరసరావుపేటలీగల్, న్యూస్‌టుడే: న్యాయసేవల కోసం నల్సా అధికారిక నంబరు 15100ను ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో అన్ని ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. బస్టాండ్, రైల్వేస్టేషన్, లేబర్ చౌకులు, కోర్టు ఆవరణలో బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయం, తహసీల్దార్, తపాలా కార్యాలయాలు, పాఠశాలలు, వైద్యశాలలు, కళాశాలలు, మార్కెట్‌యార్డులు, కోర్టు నోటీసు బోర్డుల్లో ఈ నంబరును ప్రచారం చేయాలని ఆమె కోరారు.

రసవత్తరంగా ఫుట్‌బాల్ పోటీలు


పోటీ పడుతున్న రెండు జట్లు

వినుకొండ రూరల్: వినుకొండ లయోలా పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో తొలిరోజు బాలికల జట్లు 8 జిల్లాల మధ్య నాలుగు మ్యాచ్‌లు, బాలుర జట్లు మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగినట్లు స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. బాలికల పోటీల్లో మొదటగా నెల్లూరు తూర్పుగోదావరి మధ్య పోటీలో నెల్లూరు జట్టు 3.0 పాయింట్లతో విజయం సాధించింది. రెండవ మ్యాచ్ విశాఖపట్టణం చిత్తూరు జిల్లాల మధ్య జరగ్గా చిత్తూరు జట్టు 1.0 తేడాతో గెలుపొందింది. మూడో ఆట గుంటూరు శ్రీకాకుళం జట్ల మధ్య జరగ్గా గుంటూరు 2.0 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. విజయనగరం, కృష్ణా జిల్లాల మధ్య నాలుగో మ్యాచ్ జరగ్గా కృష్ణా జట్టు 1.0 తేడాతో విజయకేతనం ఎగురవేసింది. బాలుర విభాగాల్లో గుంటూరు శ్రీకాకుళం మధ్య జరిగిన పోటీలో గుంటూరు 2.0తో గెలుపొందింది. పశ్చిమగోదావరి ప్రకాశం జిల్లా మధ్య జరిగిన ఆటలో ప్రకాశం 1.0 తేడాతో విజయం సాధించింది. తూర్పుగోదావరి, కడప మధ్య జరిగిన పోటీ డ్రాగా ముగిసింది. విశాఖపట్టణం కృష్ణా, జిల్లాతో జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్టణం 2.0 తేడాతో విజయం సాధించింది. ఈనెల 29, 30 తేదీల్లో మిగిలిన మ్యాచ్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ జట్లు నుంచి ప్రతిభ గల వారిని ఎంపిక చేసి జమ్మూ కశ్మీర్‌లో జరిగే జాతీయ పోటీలకు పంపనున్నట్లు వివరించారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ప్రారంభం


బాక్సింగ్ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్సై చెన్నకేశవులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఏఎంజీ పాఠశాలలో శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ అండర్-14, 17, 19 విభాగాలలో బాస్కెట్‌బాల్, బాక్సింగ్ ఎంపిక పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలను ఏఎంజీ సంస్థ డైరెక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, పట్టణ ఎస్సై చెన్నకేశవులు ప్రారంభించారు.

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యాజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ మురిసిపోతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి





RAMOJI FILM CITY



సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందడోలికలు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహరించిన అనుభూతి పొందుతున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మెషిన్ క్వార్టర్, వర్షంలో షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం... మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.

రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట) నరసరావుపేట డివిజన్ పరిధిలో గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కె.నాగేశ్వరరావు పేర్కొన్నారు. రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఆయన శనివారం గంజాయి కేసు నమోదు వివరాలను మాట్లాడారు. నరసరావుపేట చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన ఉప్పుతోళ్ల తిరుపతయ్య గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు శుక్రవారం రెండో పట్టణ సీఐ హైమారావు, ఎస్సైలు అశోక్, హరిబాబు నేతృత్వంలో తనిఖీలు చేపట్టగా అతని ద్విచక్రవాహనంలో సుమారు నాలుగున్నర కేజీల గంజాయి దొరికిందని తెలిపారు. నిందితుడిపై గతంలో మూడు గంజాయి కేసులున్నాయని మూడేళ్లుగా నర్సీపట్నం నుంచి గంజాయి తీసుకొచ్చి నరసరావుపేట పరిసర ప్రాంతాలలోని విద్యార్థులకు, కూలీపనులు చేసేవారికి విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయిపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎవరైనా విక్రయిస్తే కేసులు నమోదు చేసి రిమాండ్ పంపుతామని పేర్కొన్నారు.

తిరుమల లడ్డూ కల్తీపై రిలే దీక్ష


దీక్ష చేస్తున్న ముత్యం బాలగంగాధరరెడ్డి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీ వివాదంతో ప్రపంచంలోని వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు, తిరుమల పవిత్రత, ప్రతిష్ఠకు భంగం కలిగిందని పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ముత్యం బాలగంగాధరరెడ్డి పేర్కొన్నారు. తితిదే గోశాలలు ఏర్పాటు చేసి, స్వచ్ఛమైన ఆవు నెయ్యితో లడ్డూలను తయారు చేయాలని కోరుతూ పిడుగురాళ్లలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. 11 రోజులపాటు దీక్ష చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జాషువా పేరిట గ్రంథాలయం, స్మారక మందిరం ఏర్పాటు చేయాలి


జాషువా స్వగ్రామంలో రచయితల యాత్ర

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: జాతీయ కవి గుర్రం జాషువా పేరిట గ్రంథాలయం, స్మారక మందిరం ఆయన సొంత గ్రామంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ భవానీదేవి, ప్రకాష్ కోరారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో రచయితలు జాషువా జయంతి సందర్భంగా స్వగృహ పర్యటనకు ఆయన స్వగ్రామం చాట్రగడ్డపాడు వెళ్లారు. గ్రామంలోని జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేజే. రమేష్, ప్రకాష్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల్లో రాజీపడొద్దు

పెదకూరపాడు: నిత్యం ప్రజాసేవకు అంకితమైన పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. శనివారం పెదకూరపాడు పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. కేసుల పురోగతిపై దృష్టి సారించాలని, విధి నిర్వహణలో, శాంతి భద్రతలను కాపాడటంలో రాజీ పడొద్దని సిబ్బందిని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలు, నివాస భవనాలు పరిశీలించారు. సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు, క్రోసూరు సీఐ సురేష్, పెదకూరపాడు ఎస్సై గిరిబాబు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒకి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 126, రిటైల్ ధర - 148, చికెన్ విత్‌స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్ - 244.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -121 రిటైల్ ధర 143 చికెన్ విత్ స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

బ్రాహ్మణ సేవా సంఘం భారీ ప్రదర్శన


ప్రదర్శన నిర్వహిస్తున్న సంఘం సభ్యులు

ఈనాడు డిజిటల్, నర్సరావుపేట : తిరుమల తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో శనివారం నరసరావుపేటలో పరుశురాం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. వైకాపా నేతలు తితిదేను భ్రష్టు పట్టించారని ఈసందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుపతి లడ్డూ కల్తీకి బాధ్యులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక శివుడి బొమ్మ వద్ద కులమతాలకు అతీతంగా అందరూ ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్‌రెడ్డి డిక్లరేషన్ ఇచ్చాకే తిరుపతిలో అడుగుపెట్టాలని నినాదాలు చేశారు. హిందూ సంప్రదాయాలను గౌరవించే వారినే రాష్ట్రంలోని దేవస్థాన పాలకమండలిలో నియమించాలని కోరారు.

ప్రజల గుండెల్లో కవి జాషువా చెరగని ముద్ర


సత్కారం అందుకున్న వారితో అతిథులు

క్రోసూరు(అచ్చంపేట): నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని రాష్ట్ర గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి నరసింహారావు అన్నారు. శనివారం రాత్రి క్రోసూరు జైభారత్ పాఠశాల ఆడిటోరియంలో జాషువా సేవా సమితి (సత్తెనపల్లి) ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. సభకు సేవా సమితి అధ్యక్షుడు ఎం.వెంకయ్య అధ్యక్షత వహించారు. నేటి తరానికి ఆయన రచనలు ఆదర్శం కావాలని ప్రభుత్వ పాఠ్యపుస్తకాల రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు ఊటుకూరి ప్రసాదరావు (కొయ్యలగూడెం) పేర్కొన్నారు. ఎంఈవో ప్రసాదరావు, ఎంఈవో-2 గణేష్, ఉపాధ్యాయుడు సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందించిన ఊటుకూరి ప్రసాదరావు, కాటూరి ప్రసాదరావు, మన్నెం శ్రీనివాసరావు, ఎస్.శ్యాంసన్, తిరుమల రెడ్డి, పూర్ణచంద్రరావు, సాయిరాంరెడ్డిలను సత్కరించారు. మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన జైభారత్ పాఠశాల విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

రైల్వే స్టేషన్‌లో తనిఖీలు


శబరి ఎక్స్‌ప్రెస్ ఇంజిన్ ఫుట్ ప్లేట్ తనిఖీ చేస్తున్న డీఆర్ఎం

దాచేపల్లి: నడికుడి రైల్వే జంక్షన్‌ను గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణ శనివారం తనిఖీ చేశారు. ప్లాట్‌ఫాంలో మౌలిక సదుపాయాలతోపాటు మరుగుదొడ్ల శుభ్రత, ప్రయాణికులు వేచి ఉండే గదుల శుభ్రత పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఉదయం 9 గంటల సమయంలో శబరి ఎక్స్‌ప్రెస్ స్టేషన్‌కు చేరుకోగా అందులోని ఫుట్‌ప్లేట్ తనిఖీ చేశారు. పిడుగురాళ్ల - నడికుడి జంక్షన్ మధ్య గతంలో జరిగిన వరుస చోరీలపై ఆర్పీఎఫ్ పోలీసులతో మాట్లాడారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అదనపు భద్రత పెంచాలని సూచించారు. అనంతరం డీఆర్ఎం ఆన్‌బోర్డు క్లీనింగ్, హౌస్ కీపింగ్ సిబ్బందితో మాట్లాడుతూ రైళ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

నీటి శుద్ధి కేంద్రం నిర్వహణపై వివాదం

చిరుమామిళ్ల (నాదెండ్ల): చిరుమామిళ్లలో నీటి శుద్ధి కేంద్రం నిర్వహణపై తెదేపాలోని రెండు వర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. గత ఐదేళ్లు వైకాపా నేతలు దీన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో తెదేపా నేతలు రంగ ప్రవేశం చేశారు. వీరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. రెండు వర్గాల్లో తలెత్తిన బేదాభిప్రాయాలతో ఆగస్టు 12న తాళాలు వేశారు. దీనిపై పెత్తనం చెలాయించే వ్యవహారమై అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. ఉభయ వర్గీయులు ఎవరికి వారే పట్టుదలతో దీన్ని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. శుక్రవారం రాత్రి నాదెండ్ల ఎస్సై పుల్లారావు సమక్షంలో ఓ వర్గం మద్దతుదారులు తాళం పగలగొట్టడంతో ప్రత్యర్థి వర్గీయులు అభ్యంతరం తెలిపారు. పోలీసుల సమక్షంలో ఈ వ్యవహారం కొలిక్కిరాలేదు. మళ్లీ తాళాలు వేశారు.

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి



విద్యార్థికి ఉపకార వేతనం అందిస్తున్న డీఎస్పీ నాగేశ్వరరావు

వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలని నరసరావుపేట డీఎస్పీ కె. నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మండలంలోని వేల్పూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పది,ఏడో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పారా గోపయ్య స్మారక ప్రతిభ పురస్కారాలు పంపిణీ చేశారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వీఆర్‌ఏ సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు. ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని సర్వేయర్ల సంఘం భవనంలో శనివారం వీఆర్‌ఏ, వీఆర్వోల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాన్‌సైదా, ప్రధాన కార్యదర్శిగా నరసింహారావును ఎన్నుకున్నారు. అర్హులైన వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని కోరుతూ ఆర్డీవో సరోజినికి వినతిపత్రం అందజేశారు.

పేదల ఇంటి నిర్మాణానికి తోడ్పాటు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేటసెంట్రల్, నూజండ్ల, వినుకొండ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు 2025 మార్చి నాటికి ఇళ్లు పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. శనివారం 'మన ఇల్లు- మన గౌరవం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పలపాడు వద్ద ఉన్న జగనన్న కాలనీలో గృహ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్చి 2025 తర్వాత నిర్మించుకునే ఇళ్లకు బిల్లులు ఇవ్వడం కుదరదని, ఇప్పటి వరకు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వం ప్రవేశపెట్టే కొత్త పథకానికి అర్హులు కాదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కాలనీలో మౌలిక వసతులు లేవని, కల్పించాలని అడగ్గా వసతులు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు ఇస్తామని నూజండ్ల తహసీల్దార్ రమేష్‌కుమార్ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గృహనిర్మాణ లబ్ధిదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. వినుకొండ పట్టణ పేదల కోసం ఏర్పాటు చేసిన జాలలపాలెం లేఔట్ 100 ఎకరాలలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి కోరారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శనివారం మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గృహనిర్మాణశాఖ సిబ్బంది, గ్రామ సచివాలయాల ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు.

చప్టా నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు

వరదొస్తే ఆ మార్గంలో కాలనీకి వెళ్లలేని పరిస్థితి



వరద ఉద్ధృతికి కోతకు గురైన చప్టా (సర్కిల్)

న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

పట్టణంలో పేదల కోసం గత వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో మండల పరిధిలోని ఉప్పలపాడు వద్ద 5000 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చింది. సౌకర్యాలు కల్పించకపోవడంతో 5వేల మందిలో 1800 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. మిగిలిన వారివి బేస్‌మట్టం, గోడలు, స్లాబు వంటి దశల్లో ఉన్నాయి. కొంతమంది అసలు బేస్‌మట్టం వేయలేదు. ఇళ్ల నిర్మాణం పూర్తయి సుమారు 1500 మంది ఉంటున్నారు. అయితే రోడ్లు, మురుగు కాలువలు, తాగునీరు వంటి సౌకర్యాలు లేక అధిక శాతం మంది కాలనీలో ఉండేందుకు ఇష్ట పడడం లేదు. వర్షం కురిస్తే ఇప్పటికీ కాలనీలోకి అడుగు పెట్టలేని దుస్థితి. ఇదిలా ఉంటే కాలనీని ఆనుకొని వాగు ప్రవహిస్తోంది. ఈ వాగు భారీ వర్షాలకు పొంగి కాలనీలోకి వెళ్లే రహదారిని ముంచెత్తుతోంది. ఆ సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోంది. నిరుడు భారీ వర్షాలకు వాగు పొంగటంతో రహదారి కొట్టుకుపోయి గండి పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అప్పుడు గృహనిర్మాణశాఖ వారు గండిని మట్టితో పూడ్చించారు. అనంతరం ఆరు తూములు వేసి నామమాత్రంగా లోలెవల్ చప్టా నిర్మించారు. అది ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైంది. చప్టా నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో బ్రిడ్జి కోతకు గురైందని కాలనీవాసులు చెబుతున్నారు. తిరిగి మళ్లీ భారీవర్షాలు కురిసి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తే కోతకు గురై గండి పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి ఎత్తయిన చప్టా నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

తపాలా ఉద్యోగుల మోసంపై విచారణ



వివరాలు నమోదు చేసుకుంటున్న విచారణ అధికారులు

కనపర్రు (నాదెండ్ల), న్యూస్‌టుడే: తపాలా ఖాతాలో పొదుపు కోసం చెల్లించిన ప్రజల సొమ్మును జమ చేయకుండా స్వాహా చేసిన వ్యవహారంపై శనివారం రెండో రోజు కూడా విచారణ నిర్వహించారు. బ్రాంచి పోస్టు మాస్టర్ చందు, బట్వాడ ఉద్యోగి సలీంపై ఉన్నతాధికారుల ఆదేశం మేరకు చిలకలూరిపేట బ్రాంచి ఇన్‌స్పెక్టర్ సురేష్, సిబ్బంది విచారించారు. చేతివాటం చూపిన ఇద్దరు ఉద్యోగుల నుంచి రూ.8లక్షలు రాబట్టిన ఉన్నతాధికారులు ఈ సొమ్మును ఖాతాదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. సంబంధిత ఖాతాదారుల సమాచారం, వాళ్లు చెల్లించిన సొమ్ము వివరాలను తెలుసుకున్నారు. ఇద్దరు బాధ్యులను విధుల నుంచి తప్పించారు. నరసరావుపేటకు చెందిన వంశీని ఇన్‌ఛార్జి పోస్టు మాస్టర్‌గా నియమించారు.

CHANGE OF NAME

I, **AVVARU VENKATESWARLU** (Old Name), S/o. **Avvaru Annappa**, Resident of Door No.26-127, Subbaiah Thota, Chilakaluripet, Palnadu District - 522616, Andhra Pradesh. I have changed my name as **AVVARU VENKATESWARARAO** (New Name) S/o. **Avvaru Annappa**. Hereafter my name is known as **AVVARU VENKATESWARARAO** (New Name) S/o. **Avvaru Annappa.**

CHANGE OF NAME

I, **AVVARU JAYAPRADA DEVI** (Old Name), W/o. **Avvaru Venkateswararao**, Resident of Door No.26-127, Subbaiah Thota, Chilakaluripet, Palnadu District - 522616, Andhra Pradesh. I have changed my name as **AVVARU JAYAPRADA** (New Name) W/o. **Avvaru Venkateswararao**. Hereafter my name is known as **AVVARU JAYAPRADA** (New Name) W/o. **Avvaru Venkateswararao.**

ఆర్థిక స్వావలంబనకు అండగా కేంద్ర పథకాలు: ఎమ్మెల్యే

వాహన కార్మికుల అసోసియేషన్ రూ.లక్ష విరాళం



ఎమ్మెల్యేకు చెక్కు అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : పేదల స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు కొండంత అండగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆదిస్తోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మోటారు వాహన కార్మికుల అసోసియేషన్ సభ్యులు సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళాన్ని వరద బాధితుల సహాయార్థం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కేబీ రోడ్డులోని జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మోటారు కార్మికులకు సంబంధించి స్థానికంగా ఆటోనగర్‌లో ధర తగ్గించి ఎం.ఎస్.ఎంఈ వసతులన్నీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సుబ్బయ్యతోటలోని దత్తసాయి సన్నిధిలో షిర్డీసాయిబాబా జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయజయ సాయిట్రస్టు నిర్వాహకుడు పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో సేవాగుణం కలిగిన రెండు తెలుగు రాష్ట్రాల్లోని 70 మంది, నృత్యకళాకారులకు శ్రీ సాయి మహానుభావ ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు.

★ చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్‌గా షేక్ అబ్దుల్ రెహమాన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును శనివారం సబ్‌రిజిస్ట్రార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వైకాపా హయాంలోని మలినాలు పోవడానికే శనీశ్వర పూజలు



హోమంలో పాల్గొన్న జీవీ దంపతులు, మక్కెన, నిశ్శంకరరావు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వేంకటేశ్వరస్వామి ముందు నిలబడే ధైర్యం లేక జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారని డిక్లరేషన్ ఇచ్చి వెళ్లడానికి భయమెందుకని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జగన్‌ను ప్రశ్నించారు. విఠంరాజుపల్లిలోని శనీశ్వర ఆలయంలో ఆయన సతీమణి లీలావతితో కలిసి జీవీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జేష్ఠ్యశ్రీ, శనీశ్వరుడికి పూజలు నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల దుర్మార్గ పాలనలో పుట్టిన శనిని ప్రజలు వదిలించుకున్నారని, మిగిలిన మలినాలు పోవడానికే శనీశ్వర ఆలయంలో పూజలు చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన జిల్లా కార్యదర్శి నిశ్శంకరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

యడ్లపాడు: ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ పి.ఝాన్సీ అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖల అధికారులు శాఖాపరమైన ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కూడా తిరస్కరణకు గురవుతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదు వస్తున్నాయని తెలిపారు. రెవెన్యూ కార్యాలయం ఆ దేశాలతో మీసేవ నిర్వాహకులు దరఖాస్తులు తీసుకోవటం లేదన్నారు. రెవెన్యూ సేవల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

30న కౌన్సిల్ సాధారణ సమావేశం

చిలకలూరిపేట పట్టణం : చిలకలూరిపేట కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మైలవరపు గుండయ్య కౌన్సిల్ భవనంలో నిర్వహిస్తున్నట్లు పురపాలకసంఘ ఛైర్మన్ ఎస్కే రఫాని శనివారం తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయినటువంటి శ్రీ **అరుణాచలం మాణిక్యవేలు Triplex** S/o. అరుణాచలం, అరండల్‌పేట కాపురస్తులు, గుంటూరు వారి సూచనలు మేరకు యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా...ఈ దిగువ షెడ్యూలు దాఖలా అయిటం నెం:1 మరియు 2 ఆస్తులు **R.K. Global Industries (P) Ltd, Guntur** వారికి మాత్రమే చెందిన ఆస్తి అనియు వారల ది. 19-03-2022న శ్రీమతి **సుబ్బలక్ష్మి సుబ్బరాజు** మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు ద్వారా అనగా తమిళనాడు రాష్ట్రం Vellabotlel, Aruppuloottai, Virudhu Nagar కాపురస్తుల ద్వారా సదరు ఆస్తులను కొనుగోలు చేసి ఆపై అందు బిల్డింగు నిర్మించుకొని వ్యాపారము చేసుకొనుచున్నట్టి ఆస్తిని అమ్మచూపగా సదరు ఆస్తిని సరియైన అయివేజు చెల్లించి రిజిష్టరు పొందుటకు మా క్లయింటు ఖరారు అయిన పిదప అట్టి ఆస్తిపై ఎవరికైనను ఎట్టి హక్కు భుక్తములుగాని, ఆక్షేపణలు గాని కోర్టు జప్తులు గాని మరియు ఏ ఇతర లావాదేవీలు ఉన్న యెడల వారి యొక్క అభ్యంతరములు తెలియజేయుచూ లిఖిత పూర్వకముగా అభ్యంతరాలకు గల సాక్షాధారాలను జోడించి ఈ దిగువ ఇవ్వబడిన చిరునామాకు 7 దినముల లోపల ఈ దిగువ చిరునామాకు తెలియజేయవలసినదిగా కోరటమైనది. గడువు దాటిన పిదప ఎట్టి క్లయిములు చేసిన యెడల అవి చెల్లవని మరియు మా క్లయింటు ఖరారు పడిన రొక్కమున వారలకు చెల్లించి వారి ద్వారా రిజిష్టరు దస్తావేజు పొంది స్వాధీనము పొందగల వారని ఇందుమూలముగా తెలియజేయటమైనది. **1వ అయిటం :** పల్నాడు డి॥, నరసరావుపేట రె॥డి॥, చిలకలూరిపేట సబ్ జిల్లా, వంకాయలపాడు గ్రామం మరియు పంచాయితీ నందు డి.నెం. 168/2బి, 2బి నందు గల య 1.00లు మరియు 0.65 శెంట్లు మరియు సర్వే నెం. 1682/2 నందు య. 1.93 శెంట్లు వెరశి య. 3.58 శెంట్లు గల కన్వర్షన్ భూమి మరియు అందు నిర్మించిన బిల్డింగ్ మరియు గోడౌనుకు హద్దులు : **తూర్పు** : బండారుపల్లి దుర్గాంబ గారి భూమి హద్దు, **దక్షిణం** : డొంక/ రోడ్డు, **పడమర** : యస్.యస్.పి. బోదె కాలువ, **ఉత్తరం** : వంకాయలపాటి వల్లాకి భూమి హద్దు. **2వ అయిటం** : పల్నాడు డి॥, నరసరావుపేట రె॥డి॥, చిలకలూరిపేట సబ్ జిల్లా, వంకాయలపాడు గ్రామం మరియు పంచాయితీ నందు డి.నెం. 167/2సి2 నందు గల య 0.81శెంట్లు గల కన్వర్షన్ భూమి అందు నిర్మించిన బిల్డింగ్ మరియు గోడౌనుకు హద్దులు : **తూర్పు** : యస్.యస్.పి. బోదె కాలువ, **దక్షిణం** : వంకాయలపాటి స్వరాజ్యం గారి భూమి హద్దు, పడమర : రోడ్డు, **ఉత్తరం** : సయ్యద్ మౌలాలి గారి భూమి హద్దు.

ఇట్లు : సి. నరేంద్రబాబు, MA, B.L., **అడ్వకేట్,**

5వ లైను, బృందావన్ గార్డెన్స్, శ్రీవెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, గుంటూరు, ఫోన్ : 92464 85115

'అధిక ధరలకు ఎరువులు విక్రయం'

శావల్యాపురం : ప్రభుత్వం రైతులకు సరిపడినంత డీఏపీ ఎరువులు సొసైటీ, రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేయకపోవడంతో నల్లబజారులో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి మోహన్‌చంద్ ఆరోపించారు. శనివారం శావల్యాపురంలో మాట్లాడుతూ డీఏపీ ఎరువు బస్తాలు రూ.1350లకు కొనుగోలు చేయాల్సిన బస్తా ప్రైవేటు వ్యాపారస్తుల నుంచి రూ.1500లకు కొనుగోలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

నూజండ్ల: పోషకాహారంతోనే ఆరోగ్యంగా జీవించగలమని సీడీపీవో అనురాధ అన్నారు. నూజండ్లలో శనివారం నిర్వహించిన పోషకాహార మాసోత్సవంలో ఆమె పాల్గొన్నారు.

జాషువా పేరుతో గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం



నరసరావుపేట: జాషువాకు నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్

వినుకొండ, నరసరావుపేట అర్బన్: కవి గుర్రం జాషువా పేరుతో ఎన్నెస్పీ కాలనీలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద శనివారం జాషువా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు కవి కోకిల గుర్రం జాషువా సర్వకాలీనమైన కావ్య వస్తువును స్వీకరించి సాంఘిక సమానత్వం కోసం పోరాడిన మానవతావాది అని వక్తలు పేర్కొన్నారు. ఎన్‌బీటీఎన్‌వీసీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా జయంతి నిర్వహించారు.

వినుకొండ,: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, కుల వివక్షతను ఎదిరించి సాహితీసంద్రం ఈదిన జాషువా దేశానికి గర్వకారణమని సీపీఐ జిల్లా కార్యదర్శి మారు తీవరప్రసాద్ అన్నారు. వారి జయంతి సందర్భంగా ఆ పార్టీ నాయకులతో కలిసి శనివారం స్తూపం సెంటర్లో వారి బొమ్మలున్న ఫ్లెక్సీకి పూలు చల్లి వారి సేవలు కొనియాడారు.

అంతరిక్ష వారోత్సవాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో అక్టోబర్ 7 నుంచి 9 వరకు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇస్రో సహకారంతో కళాశాలలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఉపగ్రహాల విడి భాగాలు, ఇస్రో చేపడుతున్న అంతరిక్ష కార్యకలాపాలు, వాటి ప్రయోజనాలను శాస్త్రవేత్తలు వివరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే ప్రదర్శనను చూసేందుకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులను అనుమతిస్తామని ఆయన పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

వినుకొండ: సామాజిక పింఛన్లు అక్టోబర్ ఒకటో తేదీ మధ్యాహ్నం 12 గంటలకు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ కోరారు. కౌన్సిల్ హాల్లో శనివారం పంపిణీ సిబ్బందితో సమావేశమయ్యారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్ అయిన షేక్ ఫాతిమాబి, W/o. లేటు షేక్ మాబు సుభాని, R/o. చిలకలూరిపేట, పల్నాడు జిల్లా వారి నుండి సమాచారము పొంది ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా...

మా క్లయింటుకు మోసపు మాటలు, మాయ మాటలతో మభ్యపెట్టి తన 2వ కుమారుడైన షేక్ ఇమాంసా క్రింది షెడ్యూలు ఆస్తిని తనపేరు రిజిష్టరు గిఫ్ట్ వ్రాయించుకొని సదరు ఆస్తిని బ్యాంకులలో తనఖా పెట్టి లోను తీసుకొనుటకు ప్రయత్నములు చేయుచున్నాడని, మా క్లయింటు సదరు గిఫ్ట్ డీడ్ నెం. 16033/2023ను రద్దుపరుచుటకు కోర్టు నందు దావా వేయబోతున్నారని, ఏ బ్యాంకు అయినను లోను ఇచ్చిన యెడల దానికి సదరు బ్యాంకు వారే బాధ్యత వహించవలసి యుంటుందని, మోసపూరితంగా వ్రాయించుకున్న గిఫ్ట్ డీడ్ చట్టరీత్యా చెల్లదని మరియు సదరు ఇమాంసా గిఫ్ట్‌డీడ్‌ను రద్దుపరచుకొని, ఆస్తిని మా క్లయింటుకు స్వాధీన పరచవలెను. లేనియెడల సదరు ఇమాంసా మీద క్రిమినల్ కేసు దాఖలు చేయబోతున్నామనియు ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు: తూర్పు : కె.స్వర్ణలత గారి ఆస్తి; దక్షిణం: షేక్ ఇమాం గారి ఆస్తి; పడమర: మున్సిపల్ బజారు; ఉత్తరం: షేక్ అబ్దుల్ రహమాబి ఆస్తి. పై హద్దుల మధ్య డోర్ నెం. 13-286, 13-287, 13-288 A.C.C. రేకుల పంచ మరియు ఆర్.సి.సి. డాబా, 263.0 చ.గ. సరియగు 219.86 చ.మీ. 13వ బ్లాక్, డి.నెం. 56/1, చిలకలూరిపేట, పల్నాడు (జిల్లా).

చిలకలూరిపేట
ది. 29-9-2024

సయ్యద్ సనావుల్లా
సాపా ఆదినారాయణ
అడ్వకేట్స్, చిలకలూరిపేట

అవీ ఇవీ

రాజకీయ లబ్ధికోసమే కల్తీ నెయ్యి ప్రచారం

వినుకొండ, న్యూస్‌టుడే: నెయ్యి కల్తీ ప్రచారం రాజకీయ లబ్ధి కోసమే తప్ప మరొకటి కాదని వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చెప్పారు. వెల్లటూరు రోడ్డులోని శ్రీ కృష్ణాలయంలో శనివారం ఆ పార్టీ పిలుపు మేరకు ఏపీ ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ గౌతంరెడ్డితో కలిసి పూజలు చేశారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై అధికారులతో సమీక్ష

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజల సూచనలు, సలహాలు తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ వినియోగంపై ఎంపీడీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో ఎంపీడీవో కృష్ణకుమారి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

గౌరవ డాక్టరేట్ ప్రదానం



సురేష్

వినుకొండ, న్యూస్‌టుడే: మానవసేవా సమితి స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, తెదేపా నాయకుడు పీవీ సురేష్‌బాబు కేంద్ర మాజీ మంత్రి షానవాజ్ హుస్సేన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. సామాజిక కార్యకర్తగా, మానవ హక్కుల పరిరక్షణ పాటుపడినందుకు తనకు ఈ గౌరవం దక్కిందని సురేష్ తెలిపారు.

కంటి వైద్య శిబిరం ప్రారంభం

చిలకలూరిపేట గ్రామీణ : సర్దార్ భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ సుభానీ కోరారు. మండలంలోని వేలూరులో ఎంవీ రెడ్డి కంటి ఆసుపత్రి నరసరావుపేట వారి సౌజన్యంతో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

నూజండ్ల, న్యూస్‌టుడే: అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు వస్తుందని ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు అన్నారు. కంభంపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన హిందీ ఉపాధ్యాయుడు అనుపోజు సోమ సూర్యప్రకాష్‌రావును శనివారం సన్మానించారు. ఎస్ఎంసీ ఛైర్మన్ పన్ను కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

108 వెండి తమలపాకుల బహూకరణ

వినుకొండ రూరల్: గోనుగుంట్లవారిపాలెం హరిజన కాలనీకి చెందిన భక్తులు కాళంగి వెంకటకోటయ్య, వెంకటరమణ దంపతులు మదమంచిపాడు వీరాంజనేయస్వామి వారికి 108 వెండి తమలపాకులు చేయించి శనివారం ఆలయ ఈవో సుధాకరరెడ్డికి అందజేశారు. నిత్య పూజ, అలంకరణ నిమిత్తం రూ.26 వేలతో వెండి తమలపాకుల దండ చేయించినట్లు తెలిపారు.

మాజీ మంత్రి కాసు పుట్టినరోజు

నరసరావుపేటసెంట్రల్: మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలోని తురుమెళ్లకు చెందిన గంగవరపు సుమతి తన భర్త లింగారావుతో కలిసి సంతగుడిపాడు నుంచి వస్తుండగా గుర్తు తెలియని వాహనం శుక్రవారం ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన సుమతిని నరసరావుపేటలోని వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రొంపిచర్ల ఎస్సై అశోక్ తెలిపారు.

మోటార్ల వైరు చోరీ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని గంగన్నపాలెం గ్రామంలో పొలాల్లో 16 మంది రైతులకు చెందిన సబ్ మెర్సిబుల్ బోర్లలో కేబుల్ వైరు చోరీకి గురైంది. గ్రామానికి చెందిన పెద్దారావు, సతీష్, శ్రీను, గోపి, బాలయ్య తదితర రైతులకు చెందిన బోర్ల వద్ద వైరును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. రెండు రోజుల క్రితమే విద్యుత్తు మోటార్లు, రాగి తీగ, కేబుల్ వైరు దొంగతనం కేసుల్లో ఏడుగురు నిందితులను పోలీసులు పట్టుకుని అరెస్టు చేసినా తిరిగి అవే దొంగతనాలు జరగడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థులకు మెటీరియల్స్ అందజేత

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక బీఆర్‌ఐజీ ఉన్నత పాఠశాలలో 130 మంది పదో తరగతి విద్యార్థులకు ఒయాసిస్ సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ శనివారం ఉచితంగా అందజేశారు. మరియు ట్రిపుల్ ఐటీ చదువుతున్న విద్యార్థినికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. చుండి సునీత, మణిమాల, ఇందిరా, జయలక్ష్మి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

నూజండ్ల, న్యూస్‌టుడే: అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వ్యవసాయాధికారి సుగుణాబేగం హెచ్చరించారు. శనివారం నూజండ్ల మండలంలోని ఎరువుల దుకాణాలు, సొసైటీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు.

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ఆరు నెలలకోసారి పరీక్షలు తప్పనిసరి



మాట్లాడుతున్న వైద్యుడు శ్రీనివాసరెడ్డి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: నలభై ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఆరునెలలకు ఒకసారి గుండె పరీక్షలు చేయించుకోవాలని వైద్యుడు శబరి గిరీష్ చెప్పారు. శనివారం పట్టణంలోని అంజిరెడ్డి ఆసుపత్రిలో ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2డీ ఎకో, ఈసీజీ పరీక్షలు చేయించుకోవడం వల్ల గుండె సమస్యలు ముందుగానే తెలుసుకోవచ్చన్నారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టరు, వైద్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.

యువతకు ఉద్యోగావకాశాలు



ఎంపికైన విద్యార్థులతో అధికారులు

పిడుగురాళ్ల: గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఇందులో 34 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

క్రోసూరు(అచ్చంపేట): స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో జాబ్ మేళా నిర్వహించారు. ఆరు కంపెనీలు పాల్గొనగా.. 188 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 47 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
మాచర్ల గ్రామీణ: 80085 73181 గురజాల: 80085 7 3176

? గత ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రధాన రహదారి మరమ్మతు పనుల్ని అస్తవ్యస్తంగా చేపట్టారు. గుంటూరు రోడ్డులోని ఆఫీసర్స్ కాలనీ నుంచి నరసరావుపేట చెక్‌పోస్టు వరకు రోడ్డు ఎగుడు దిగుడుగా ఉంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.
- **చలమయ్య, రైతు సంఘ నాయకుడు**

✔ ప్రధాన రహదారితో ఉన్న ఇబ్బందుల్ని చాలామంది మా దృష్టికి తీసుకొచ్చారు. కౌన్సిల్ నిర్ణయంతో రహదారి ఎత్తు పల్లాలను సరిచేసే చర్యలు తీసుకుంటాం.
- **షమ్మి, మున్సిపల్ కమిషనర్, - న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

? గర్నెపూడిలోని ఎస్సీకాలనీలో ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే సిమెంటు రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తోంది. సిమెంటు డ్రెయిన్లు నిర్మించి సమస్య తీర్చాలి.
- **కాశీమాల మార్కు, గర్నెపూడి**

✔ గతంలో మురుగు కాలువ పూడిక తీయించాం. సిమెంటు డ్రెయిను నిర్మాణానికి ఇటీవల గ్రామ సభలో ప్రతిపాదించాం. నిధులు మంజూరు కాగానే నిర్మాణం చేపడతాం.
- **అంకమ్మరావు, పంచాయతీ కార్యదర్శి**
- న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ

జ్వరాలతో చిన్నారులు విలవిల

బడుల్లో తగ్గుతున్న హాజరు

ఆసుపత్రులు కిటకిట

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

విషజ్వరాలతో చిన్నారులు విలవిల్లాడుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ట్యూషన్లకు గైర్హాజరవుతున్న పిల్లల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గతంలో పిల్లలకు జ్వరం, జలుబు, దగ్గు వస్తే రెండు, మూడ్రోజుల్లో తగ్గేది. ఇప్పుడు మూడు నుంచి ఐదు రోజుల వరకు సమయం పడుతుండడం వైద్యులు చెబుతున్నారు. దీంతో ఆసుపత్రికి పిల్లల్ని తీసుకెళ్లి అన్నిరకాల పరీక్షలు చేయిస్తున్నారు. చిన్నారులు తల్లిదండ్రుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ఇంట్లో ఓ పిల్లాడికి జ్వరం వస్తే అందరికీ వ్యాప్తి చెందుతోంది. జ్వరాలతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.

- సత్తెనపల్లికి చెందిన ఓ ప్రైవేట్ ఉపాధ్యాయుడికి తొలుత ఆయనకు జ్వరం వచ్చింది. ఆ తర్వాత ఆయన కుమార్తెలిద్దరూ జ్వరం బారిన పడ్డారు. పెద్ద కుమార్తెను ఆసుపత్రిలో చేర్పి చికిత్స అందించాల్సి వచ్చింది. మరో ప్రైవేట్ పాఠశాలలో ఆరు నుంచి ట్యూషన్‌లో మరొకరికి అలా 12 మందికి జ్వరాలు సోకాయి.
- నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జ్వరాలతో చిన్నారుల సంఖ్య రోజురోజుకూ తగ్గుతోంది. మొదట్లో తరగతి గదికి నాలుగు నుంచి ఎనిమిది వరకు విద్యార్థులు జ్వరాలతో బడికి వచ్చేవారు కాదు. ఇప్పుడు ఒక్కో తరగతి గదిలో 15 నుంచి 20 మంది ఉంటున్నారు. వందల్లో జ్వర పీడితులైన చిన్నారులు ఉంటున్నారు.
- పిడుగురాళ్లలో ఓ ప్రైవేట్ ఉద్యోగి కుటుంబంలో తొలుత ఐదేళ్ల చిన్నారికి జ్వరం వచ్చి వారం రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందాల్సి వచ్చింది. ఆ కుటుంబంలోనే మరో ఇద్దరు చిన్నారులు ఆసుపత్రి పాలయ్యారు. ఐదు, మూడో తరగతి చదివే విద్యార్థులు విష జ్వరాలతో విలవిల్లాడారు. ఆ పిల్లలు చదువుకునే పాఠశాలలో ప్రతి తరగతి గదిలోనూ పదుల మంది జ్వరపీడితులు ఉన్నారు.

- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి జిల్లాలో 2034 ఉండగా వాటిలో 1 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు 3.02 లక్షల మంది ఉన్నారు. వీరిలో సుమారు 70 వేలు నుంచి 80 వేలు మంది వరకు విద్యార్థులు గైర్హాజరవుతున్నారు.



నిర్లక్ష్యం చేయొద్దు

పిల్లల్లో ప్రస్తుతం ఎక్కువమంది వైరల్ జ్వరాలు, ఫ్లూ, ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. విషజ్వరాలతో జిల్లాలో అన్ని ఏపీవీపీ ఆసుపత్రుల్లో చిన్నారులు చికిత్స పొందుతున్నారు. పిల్లల్లో సహజ నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో వారు త్వరగా జ్వరం బారినపడుతున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఏపీవీపీ ఆసుపత్రుల్లో ఏర్పాట్లు చేశాం. పరిశుభ్రతపై పిల్లల్లో అవగాహన పెంపొందించాలి. పౌష్టికాహారాన్ని అందించాలి. జ్వరంవస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వాసుపత్రులకు తీసుకెళ్లి పరీక్షలతో చికిత్స చేయించాలి.

– డాక్టర్ బీవీ రంగారావు, ఏపీవీవీపీ డీసీ, పల్నాడు.

అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో జ్వరాలు

- ఈ ఏడాది నమోదైన డెంగీ కేసులు: 226
- మలేరియా కేసులు: 2
- గత నెలలో సేకరించిన రక్త నమూనాలు: 47 వేలు

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు ఇలా..

పాఠశాలలు	మొత్తం విద్యార్థులు	హాజరు
1522	1,39,009	1,14,462

పోషకాహారంతో ఆరోగ్యం

సత్తెనపల్లి గ్రామీణ: సత్తెనపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో పౌష్టికాహార మాసోత్సవాలు శనివారం నిర్వహించారు. పోషకాహారంతో కలిగే ప్రయోజనాలను సీడీపీవో శ్రీలత వివరించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం తల్లీ బిడ్డకు మేలు అన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు.

యువత రక్తదానం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు రావాలని పట్టణ సీఐ వెంకట్రావు చెప్పారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఏహెరి సీతారాం ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, నరసింహారావు, మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య గణన చేపట్టండి

సత్తెనపల్లి: నైపుణ్య గణన త్వరగా పూర్తిచేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు డిమాండ్ చేశారు. స్థానిక పుతుంబాక భవన్‌లో శనివారం నిర్వహించిన డీవైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ అక్టోబరు 1న నరసరావుపేటలో దీక్ష చేపట్టబోతున్నట్లు తెలిపారు. డీవైఎఫ్ఐ సత్తెనపల్లి పట్టణ కన్వీనర్‌గా శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.

30న జిల్లా జట్ల ఎంపిక

సత్తెనపల్లి : ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాల్ బ్యాడ్మింటన్, రైఫిల్, షూటింగ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలను గుడిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 30న నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారావు తెలిపారు. 2006 జనవరి 1 తర్వాత జన్మించిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

బెల్లంకొండ, న్యూస్‌టుడే: నులిపురుగులతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చంద్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి కోటేశ్వరరావు తెలిపారు. శనివారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.

రాష్ట్ర, జిల్లా పోటీలకు ఎంపిక



వెల్దుర్తి: కబడ్డీ జట్టుకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి అండర్-14, 17 విభాగం కబడ్డీ పోటీలకు శిరిగిరిపాడు ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో శ్రావణి, వివేచన, అండర్-17 విభాగంలో నవీన, శ్రీవల్లి, అనువమ్మ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పద్మ, పీఈటీ శివపుణ్యావతి తెలిపారు.

క్రోసూరు(అచ్చంపేట): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో పోటీల్లో క్రోసూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మేరీజోన్స్ తెలిపారు. ఎం.సుధీర్, సంతోష్, గణేష్, సాల్మన్‌రాజ్, నారాయణ ఎంపికయ్యారని పీఈటీ నరసింహారావు పేర్కొన్నారు.

పిడుగురాళ్ల: అండర్-17 వాలీబాల్ పోటీల్లో పట్టణంలోని సెంటాన్స్ పాఠశాల విద్యార్థులు వి.ప్రవల్లిక, వి.కేశవ్ ప్రతిభ చాటి, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ పోతురాజు తెలిపారు. నారాయణ పాఠశాల విద్యార్థులు పి.తేజస్వి, పి.ముష్కరిబేగం, డి.స్నేహచంద్రిక, ఎల్.తమన్‌శ్రీ ఆదిత్య, పి.శివబాలాజీ, తనుశ్రీ, బి.మహేష్ దీప్తిశ్రావ్య, జువేరియాతబస్సుమ్, హప్సనజమున్నిసా వివిధ విభాగాల్లో జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నరసింహారావు పేర్కొన్నారు.

అసమానతలపై గళమెత్తిన కవి జాషువా



జీవన రేఖలు కవితా సంపుటి ఆవిష్కరిస్తున్న నాయకులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకున్న నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కొనియాడారు. పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద జాషువా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జాషువా పోరాడారన్నారు. పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి షరీఫ్, నిమ్మయ్య, పుల్లారావు, అస్సాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

సత్తెనపల్లి: నవయుగ కవి, విశ్వనరుడు గుర్రం జాషువా అని మాజీ మేయర్ కన్నా నాగరాజు అన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని విగ్రహం వద్ద శనివారం గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. కళాసారథి నూతలపాటి సాంబయ్య రచించిన జీవన రేఖలు కవితా సంపుటిని ఆవిష్కరించారు.

అచ్చంపేట: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బీసీ నాయకుడు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన గుర్రం జాషువా జయంతి కార్యక్రమంలో మాట్లాడారు. అంబేడ్కర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలోనూ వేడుకలు నిర్వహించారు.

పెదకూరపాడు: సమాజంలో అసమానతలు, రుగ్మతలు తొలగి, సమానత్వం సాధించాలని కోరుకున్న గొప్పవ్యక్తి గుర్రం జాషువా అని ప్రజాకవి దర్శి శేషరావు అన్నారు. శనివారం జాషువా జయంతి కార్యక్రమం పెదకూరపాడు కచేరీ సెంటర్‌లో నిర్వహించారు.

బెల్లంకొండ(అమరావతి): అమరావతి ప్రజానాట్య మండలి కార్యాలయంలో జాషువా జయంతి నిర్వహించారు. ప్రజానాట్య మండలి కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, నాయకులు జాస్తి సత్యం, రాజు, పానయ్య, శరత్, కె.సత్తార్, మస్తాన్, రామయ్య పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో సరోజినీదేవి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాడు బీ జోన్ నియోజకవర్గ స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను కంభంపాడు ఉన్నత పాఠశాలలో శనివారం ఎంపీడీవో సరోజినిదేవి ప్రారంభించారు. 14, 17 ఏళ్లలోపు బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తున్నారు. ఎంఈవో సురేష్, ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం



విత్తన బంతుల తయారీలో వాసవి ఫ్యామిలీస్ క్లబ్ సభ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు స్థానిక వాసవి ఫ్యామిలీస్ క్లబ్ బాధ్యులు కదిలారు. వర్షాకాలంలో మొక్కలు నాటి, సంరక్షించేందుకు వీలుగా శనివారం క్లబ్ ఆధ్వర్యంలో 5 వేల సీడ్ బాల్స్ (విత్తన బంతులు) తయారు చేశారు. విత్తన బంతులు మొక్కలు, చెట్లుగా మారేలా చొరవ చూపిస్తామని క్లబ్ వైస్ గవర్నర్ ఆత్మకూరి హరేరామ చెంచయ్య తెలిపారు. క్లబ్ బాధ్యులు నరసింహారావు, రాజ్యలక్ష్మి, శైలజ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపుమేరకు అచ్చంపేట క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ పాఠశాలలో విత్తన బంతులు వెదజల్లే కార్యక్రమం చేపట్టారు. క్లబ్ జిల్లా సభ్యుడు వెంకటకోటిలింగం మాట్లాడుతూ తమ క్లబ్ ద్వారా వివిధ పాఠశాలల్లో 5 వేల విత్తన బంతులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినిధులు పార్థసారథి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల (కారంపూడి): వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విత్తన బంతుల తయారీని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం చేపట్టారు. మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడవచ్చన్నారు. విశ్రాంత విద్యాధికారి గాదె రామకృష్ణారావు, క్లబ్ అధ్యక్షుడు చెన్నకేశవరావు, నరసింహారావు, రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



భారీ గుంత పూడుస్తున్న కూలీలు

ఈనాడు కథనానికి స్పందన

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెదకూరపాడు, లింగంగుంట్ల, పాటిబండ్ల, అబ్బరాజుపాలెం వెళ్లే మార్గాల్లో రహదారి దెబ్బతింది. లోతట్టు చప్టాల వద్ద మట్టి కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. దీనిపై 'ప్రమాదాన్ని తప్పించండి' శీర్షికన ఈనెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పెదకూరపాడు సర్పంచి గుడిపూడి రాజు స్పందించారు. సొంత నిధులతో డస్ట్ మిశ్రమం తోలించి, కూలీలతో గుంతలు పూడ్పించారు.

వ్యర్థాల తొలగింపు

కొండమోడు(రాజుపాలెం), న్యూస్‌టుడే: కొండమోడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇరువైపులా ఉన్న వ్యర్థాలను పంచాయతీ అధికారులు శనివారం తొలగించి శుభ్రం చేశారు. అక్కడ చెత్త, చెదారంతో దుర్వాసన వస్తూ విద్యార్థులు ఇబ్బంది పడుతున్న వైనాన్ని 'వ్యర్థాలను తొలగించరూ' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. పొక్లెయిన్‌తో చెత్తా చెదారం తొలగించారు.

రేబిస్ మరణాల నియంత్రణే లక్ష్యం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: 2030 నాటికి మనుషుల్లో రేబిస్ మరణాలు లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ శ్రీనివాసరావు చెప్పారు. ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుక్కలకు రేబిస్ టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు.

మాచర్ల (విజయపురిసౌత్): రేబిస్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి ఉదయభాను అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ కె.పి.చారి, వైద్యులు జయప్రకాశ్, మరియసాగర్‌రాణి, దినేశ్వరరావు, రేవతి తదితరులు పాల్గొన్నారు.

కళ్ల జోళ్ల పంపిణీ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్, శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా వృద్ధులకు శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. గత నెల వృద్ధులకు కంటి శుక్ల శస్త్రచికిత్సలు చేశారు. వారికి వైద్య పరీక్షలు చేసి 100 మందికి కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు గుండా అశోక్‌బాబు, కార్యదర్శి నీరుమళ్ల రాజేష్, ముత్తారెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాయశ్చిత్త ప్రదక్షిణ

తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అంశం నేపథ్యంలో వైకాపా నాయకులు శనివారం ఆలయాల్లో పూజలు చేశారు. ప్రాయశ్చిత్త ప్రదక్షిణలు చేశారు. పలుచోట్ల స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయ కారణాలతో తిరుమల పవిత్రత, స్వామివారి ప్రసాదం విశిష్టతను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. **- న్యూస్‌టుడే, బృందం**

ఎస్సై బాధ్యతల స్వీకరణ

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి పట్టణ ఎస్సైగా పాపారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వర్తించి బదిలీలో భాగంగా దాచేపల్లికి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సంధ్యారాణి మాచర్లకు బదిలీపై వెళ్లారు.

వ్యాధులపై అప్రమత్తత

అమరావతి: కాలాగుణ వ్యాధులైన మలేరియా, డెంగీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి రవి అన్నారు. శనివారం మండెపూడి గ్రామంలో ఆయన పర్యటించి, కాలానుగుణ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై విచారణ

లగడపాడు(పెదకూరపాడు): లగడపాడులో వినాయకుడి శోభాయాత్ర సందర్భంగా జరిగిన గొడవపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధించి సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు శనివారం విచారణ చేపట్టారు. దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న నరసింహారావు, ఏసుపాదంతోపాటు వారి బంధువులు, స్థానికులతో మాట్లాడారు.

ఫోర్జరీ సంతకాలపై కేసు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలో విలువైన స్థలాలకు మున్సిపల్ కమిషనర్, టౌన్ సర్వేయర్ సంతకాల ఫోర్జరీతో ఎండార్స్‌మెంట్‌లు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వ్యవహారంపై పోలీసులు దృష్టి సారించారు. మున్సిపల్ టౌన్ సర్వేయర్ షఫి నకిలీ ఎండార్స్‌మెంట్‌లు సృష్టించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొలపల్లి వెంకట్రావు, చల్లా వెంకటేశ్వర్లు, చల్లా శివమ్మపై పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

సబ్‌రిజిస్ట్రారుగా ఐజాక్

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల సబ్‌రిజిస్ట్రారుగా ఐజాక్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. గిద్దలూరు నుంచి బదిలీపై వచ్చిన ఆయన విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన ప్రశాంతి గురజాల కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

రహదారి భద్రతపై అవగాహన

నకరికల్లు: గుండ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఎస్ఐ సురేష్ హాజరై రోడ్డు భద్రత, డ్రగ్స్, మహిళలపై అఘాయిత్యాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.

జగన్ ఎక్కడ?

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పూజల్లో పాల్గొనాలని వైకాపా శ్రేణులకు పిలుపునిచ్చిన జగన్ ఎక్కడున్నారని జనసేన పార్టీ సమన్వయకర్త కటకం అంకారావు ప్రశ్నించారు. గురజాలలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం, ఆచారాలను గౌరవిస్తే జగన్ ఆలయాలకు ఎందుకు వెళ్లలేదన్నారు.

గురజాల గ్రామీణ: తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం దురదృష్టకరమని తెదేపా సీనియర్ నాయకుడు చల్లగుండ్ల బాబు అన్నారు. రాజకీయాలకు అతీతంగా తిరుమల పవిత్రతను కాపాడాలని కోరారు.

రాగి తీగ దొంగల అరెస్టు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: నార్నెపాడులో ఎయిర్‌టెల్ మొబైల్ సిగ్నల్ టవర్ నుంచి శుక్రవారం రాగి తీగ చోరీ చేసిన పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్ సుభాని, రామినేని నాగేశ్వరరావును శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై సోమేశ్వరరావు చెప్పారు. నిందితుల నుంచి రూ.48,600 విలువ చేసే రాగి తీగ, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గుమస్తాల సంక్షేమానికి కృషి చేయాలి

సత్తెనపల్లి: న్యాయవాది గుమస్తాల సంక్షేమానికి కృషి చేయాలని ఆ సంఘ బాధ్యులు శనివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. మ్యాచింగ్ గ్రాంట్, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, న్యాయవాదుల తరహాలో రూ.30 లక్షల కార్పస్ ఫండ్, అర్హులందరికీ ఇంటి స్థలాలు, పక్కా ఇళ్లు కేటాయించాలని కోరారు. గుమస్తాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు బాలకృష్ణ, గోపాలకృష్ణమూర్తి, సురేష్, సాంబశివరావు, అంబేడ్కర్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

వీధి శునకాల దాడి

అమరావతి: వీధి శునకాల దాడితో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అమరావతి మండలం లేమల్లె గ్రామానికి చెందిన నంబూరు హనుమంతరావు(50) శనివారం పొలంలో పనిచేసుకుంటుండగా కుక్క కరవడంతో పలు చోట్ల గాయాలయ్యాయి. మెరుగైన చికిత్సకు గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు.

అన్నదాతలపై నిర్లక్ష్యం

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ విధివిధానాలు ప్రకటించాలని డిమాండు చేస్తూ ఏపీ రైతు సంఘం, కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో సత్తెనపల్లి తహసీల్దారు కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేశారు. కౌలురైతు సంఘం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు గడిచినా రైతులకు ఇచ్చిన హామీపై పెదవి విప్పడం లేదన్నారు. ప్రతి రైతు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం ఇస్తామని చెప్పినా కార్యాచరణకు నోచుకోలేదన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలమయ్య మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు.

డిగ్రీ కళాశాలలో ట్రేడ్ ఫెయిర్

మాచర్ల (కారంపూడి): ఎస్కేబీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం బీకాం విద్యార్థులు ట్రేడ్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. కామర్స్ విభాగాధిపతి మోహనరావు నేతృత్వంలో స్టాళ్ల ఏర్పాటు చేయగా.. ప్రిన్సిపల్ లక్ష్మీకుమారి ప్రారంభించారు.

సహకార సంఘాలకు తాఖీదులు

- ఐటీ, జీఎస్టీ చెల్లించాలని నోటీసులు
- దిద్దుబాటు చర్యలపై అధికారుల దృష్టి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

రైతులకు సేవలందించడంలో కీలకమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)కు ఆదాయ పన్నుశాఖ నుంచి తాజాగా తాఖీదులు అందాయి. సంఘాల్లో క్రయవిక్రయాల ద్వారా వచ్చే ఆదాయంపై పన్ను చెల్లించాలని ఐటీ.. వ్యాపార లావాదేవీలపై జీఎస్టీ చెల్లించాలని నోటీసుల్లో పేర్కొనడంతో సంఘ బాధ్యుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. పన్ను పోటుపై పర్యవేక్షక అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు.

నష్టాలు ఉన్నాయంటూ..

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 167 పీఏసీఎస్‌లు ఉన్నాయి. వీటిలో సుమారు 60 సంఘాలు నష్టాల్లో ఉన్నాయి. 2021-22 నుంచి రిటర్న్స్ దాఖలు చేయాలని ఆదాయపన్ను శాఖ ఆదేశాలు జారీ చేసినా.. నష్టాల్లో ఉంటే రిటర్న్స్ దాఖలు ఏంటని అవి స్పందించలేదు. మిగిలిన వాటిల్లోనూ సింహభాగం రిటర్న్స్‌ను దాఖలు చేయలేదు. చాలావరకు పంట రుణాలకే పరిమితమవ్వగా.. బినామీల కారణంగా అవి కూడా నష్టాల్లో కూరుకుపోయాయి. మరోవైపు కొన్ని సంఘాలు ఎరువుల విక్రయం, పెట్రోలు బంకుల నిర్వహణ, వాణిజ్య సముదాయాల నిర్వహణతో ఆదాయం పెంచుకున్నారు. డిపాజిట్ల సేకరణలోనూ కొన్ని ముందంజలో ఉన్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రైతుల నుంచి సేకరిస్తున్న డిపాజిట్లు, రుణాలపై వసూలు చేస్తున్న వడ్డీపై పన్నులు చెల్లించాలని నోటీసులు రావడం విశేషం.



నకరికల్లు సహకార పరపతి సంఘ కార్యాలయం

- 2017 జులై 1 నుంచి జీఎస్టీ వసూళ్లు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లాయి. ఎరువుల విక్రయాలపై జీఎస్టీ 18 శాతం చెల్లించాల్సి వస్తోంది. గతంలో సహకార సంఘాలకు ఆదాయ, వ్యయాల లెక్కలు చూపేవారు కాదు. 2017 నుంచి 2021 వరకు ఆదాయ, వ్యయ వివరాలు తెలియజేయాలంటూ నోటీసులు రావడంతో సంఘాల నిర్వాహకుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. జీఎస్టీ నోటీసులకు చార్టెడ్ అకౌంటెంట్లను ఏర్పాటు చేసుకుని లెక్కలు చూపించే పనిలో ఉన్నారు.

మినహాయింపు ఇవ్వాలని విన్నపం

సహకార సంఘాల ఖర్చులపై ప్రభుత్వ ఆడిటర్లే పరిశీలించి గతంలో నివేదికలు ఇచ్చారు. రెండేళ్లుగా బయటి ఆడిటర్లతో జమా ఖర్చుల నివేదిక తయారు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఆదాయపన్ను చెల్లింపులపై ఇప్పటివరకు ఏ ఒక్క సంఘానికి అవగాహన కల్పించలేదు. ఇప్పటికిప్పుడు పన్నులు చెల్లించాలని నోటీసులు రావడంపై ఉద్యోగ సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు పన్ను నుంచి మినహాయింపునిచ్చే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

ఎక్కువ సంఘాలు ఐటీ రిటర్న్స్ దాఖలు చేయలేదు. లాభాలు ఉన్నా లేకపోయినా రిటర్న్స్ దాఖలు చేయాలనే అవగాహన లేకపోవడమే సమస్యగా మారింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో లావాదేవీలకు సంబంధించి వివరాలు నమోదు చేయిస్తున్నాం. ఆడిటర్లు, చార్టెడ్ అకౌంటెంట్ల ద్వారా ఐటీ, జీఎస్టీ నోటీసులకు స్పందన తెలియజేస్తున్నాం. – **కృష్ణవేణి, సీఈవో**

EENADU e Classifieds

AGRI BUSINESS

గుంటూరు - Ch పేట హైవేలో బోయపాలెం దగ్గర మంచి నీటి వసతి గల పొలం మరియు డైరీ ఫార్మ్ & కోళ్ల ఫారంలకు పనికి వచ్చు 10,000 చ॥అ॥ షెడ్స్ అద్దెకు కలవు. 70953 01212.

AUTO

VEHICLES FOR SALE

★2019 **టాటా** మోడల్ ఎక్స్‌ప్రెస్ బస్సు ★2020 **అశోక్** లేలాండ్ స్లీపర్ (వెన్నెల) బ్యాంక్ వారి వేలం ద్వారా అమ్మబడును. వివరములకు ✆ 90301 61117.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers and Distributors for Alkaline Water Bottle Company in Vijayawada. Cont: 89779 24233, 94404 14646.

BUSINESS OFFER

అద్భుత వ్యాపార అవకాశాలు మీ పెట్టుబడికి పూర్తి భద్రత, యూట్యూబ్ ఛానెల్ పార్ట్‌నర్స్, సాటిలైట్ ఛానెల్ ఫ్రాంచైజీస్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్, Bank FDS, OTT, షార్ట్ ఫిలిమ్స్, షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్, టూరిజం Etc. 8499973335, 7799799567, 7659977788.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

BUILDING CONSTRUCTION

పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలగొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. 89771 21212, 98850 16500.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 80961 13137, 96424 58892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహర మహల్ ఎదురుగా, L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. 98662 22717, 98481 83887.

EDUCATION

డిగ్రీ/ PG/ Complete in One Year (All Groups) Diploma, B.Tech, M.Tech, MBA, MCA, Ph.D etc. Exams in Nov. ✆ 94926 36000, 90691 09109.

రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM. Ph:8866977112, 339.

SPOKEN ENGLISH

ఇంగ్లీషు చాలా చాలా చాలా సులభంగా మాట్లాడండి 60 గళ్ల ద్వారా రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరు కండి ప్రామాణిక 10/4 అరండల్‌పేట, గుంటూరు. Ph: 94405 39029.

COACHING CENTRES

లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET- 2025 (AP & TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801.

RRB-NTPC మరియు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలపై MLC. K.లక్ష్మణరావు గారిచే అవగాహన సదస్సు: 29-9-24, 10AM, బ్రాడీపేట. 99481 04082.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi/ English & French With in 30 Days 100% Guarantee for all ages. Free Demo. ✆ 98495 42456.

DISTANCE EDUCATION

ఒపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్ పేట, గుంటూరు. 73967 55801.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రీలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 90632 90864.

తాడికొండ పెదపరిమి పొలంపై లోన్ (Finance) కావలెను. Contact Only Financiars. Cell: 9550579985.

HEALTH & CARE

మీ ఇంట్లో నుండే సమతుల్య ఆహారం తీసుకుంటూ మీ శరీర బరువు తగ్గించుకోవచ్చు. మరి బరువు తగ్గాలనే ఆలోచన ఉంటే Call: 74165 79795.

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరు:- మాధవి గ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

HOME NEEDS

MOSQUITO SCREENS

Fiber Glass Netlon Designer Mosquito Screens Flegent Colour Detachable Washable Free Estimation. Durga Prasad. ✆ 86340 02257, 98495 69111.

మెష్‌డోర్స్, విండోమెష్‌లు, కప్‌బోర్డ్స్, కర్టెన్స్, రాడ్స్, బ్లైండ్స్, UPVC Windows వాల్ పేపర్, బాత్‌రూమ్ PVC డోర్స్, సీలింగ్స్, గణేష్ - 99495 25123.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటి ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆ 90305 09880, 77021 27789.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Machine: Tata Hitachi Zaxis-370, 2017 Model, Good Running Condition. For Granite Quarries. Cell: 92469 31684, 92469 31686.

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్సులు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph: 9246249543, 9000688888.

PROFESSIONAL SERVICES

VAASTU

పరిశోధన అనుభవము గల వాస్తుశాస్త్ర నిపుణులు గౌరు వాస్తు మునియ్య. పాత ఇల్లు వాస్తు మార్పులు చెప్పబడును. క్రొత్త ఇంటి ప్లానులు ఇవ్వబడును. 100% మీ ఇంటి నిర్మాణం అయ్యేంత వరకు అందుబాటులో ఉండగలను. 96409 64570.

REAL ESTATE

GENERAL

విజయవాడ సిటీ రామవరప్పాడు ★ తాడేపల్లి ★ అమరావతి రాజధాని ★ తాడికొండ ★ కంతేరు CRDA లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును. సంప్రదించగలరు. ✆ 97035 38222.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్ ఎస్టేట్, 73823 96677.

గుంటూరు సిటి లిమిట్స్‌లో ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించగలరు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. డెవలప్‌మెంట్స్ కొరకు స్థలములు కావలెను. స్కందమాత ఎంటర్ ప్రైజస్ గుంటూరు. 98850 43899.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

కుంచెనపల్లి అపర్ణ అపార్టుమెంట్స్ ఎదురు రోడ్‌లో సూర్య ఫ్లాట్స్ నందు, G+1 బిల్డింగ్ మరియు గీతాంజలి అరవింద వసుంధర విలాస్ దగ్గరలో 21x 50=116 చ||గ|| కొలతలతో ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 79816 36468, 78426 38752.

ఇల్లు కొనుక్కోవడానికి వెతుకుతున్నారా? అయితే సంప్రదించండి Junn's Agency మేము మీరు కోరుకున్న ఏరియాలో మీకు నచ్చిన ఇంటిని మీకున్న budget లో రెండు రోజుల్లో చూపిస్తాం. ✆: 97010 78858.

FLAT FOR SALE

TADEPALLI

తాడేపల్లి/ AIIMS దగ్గరలో 3BHK తేజాస్ రెసిడెన్సీ. S.Ft. 3100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ - గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయా కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

AMARAVATHI ROAD

ప్రీమియం 2BHK, 1024 sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిషడ్ 15 ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. రెరా అప్రూవ్‌డ్ ప్రాజెక్ట్ XXX సబ్బుల కంపెని వెనుక, గోరంట్ల. ✆ 94935 85777.

అమరావతి రోడ్, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర గేటెడ్ కమ్యూనిటీలో అన్నివసతులతో కూడిన 2Bhk 1280, 3Bhk 1645 ఫ్లాట్స్ 5,300/- దసరా ఆఫర్. 90308 07472.

BRODIPET

2 Bed Room Flat 1200 Sq.Ft. E/F at Sarada Homes, 2/14 Brodipet Interior works finishing stage Cont: 94400 10110.

అన్నపూర్ణ రెసిడెన్సీ, 6/15, బ్రోడిపేట్‌లో సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ అమ్మకానికి ఉంది. Ph no: 8105188666, 9989426459.

బ్రాడీపేట 6/19 Rainbow Rich Land సూపర్‌డీలక్స్ 1800 Sft. 3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధంగా E/N కొద్ది ఫ్లాట్స్ కలవు. ✆ 9704139333, 9885700115.

2BHK 1156 Sft కామన్ కార్ పార్కింగ్‌తో నార్త్ ఫేసింగ్ ఫుల్ ఫినిషడ్, 5th ఫ్లోర్ సాత్విక్ శాంతి విహార్ అపార్ట్‌మెంట్, బ్రాడీపేట 1/17-18 మధ్య రేటు: 45 ల॥ 96424 44101: 98496 28582.

GUJJANAGUNDLA

2BHK East facing flat, first floor for 30 Lakhs at SVN colony extension. Contact: 9948413349, 9705493645.

గుంటూరు, SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారకరామానగర్ 9వ లైను మెయిన్‌రోడ్‌లో పాయింటీ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft గల ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మబడును. 92469 68855.

3 BHK 1515 Sft & 2 BHK 1140 Sft. ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ అమ్మకం. పద్మజ క్లాసిక్స్, రత్నగిరినగర్ 4th లైన్ పలకలూరు రోడ్, గుంటూరు. ✆ 9848134628, 9246646625.

SVN కాలనీ ఎక్స్టెన్షన్, తారకరామా నగర్ 2వ లైన్ SR Elite అపార్ట్మెంట్ నందు 4BHK (2890 Sft) వెస్ట్ ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. 100% వాస్తు 94910 34747.

MANGALAGIRI

VJA, మంగళగిరి, ఎత్తైన ప్రదేశము NRI హాస్పిటల్ వెనుక, క్రిస్టల్ గార్డెన్స్ నందు గేటెడ్ కమ్యూనిటీ సౌకర్యంతో స్వీట్ వాటర్‌తో అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అమ్మబడును. కొనదలచిన వారు సంప్ర: ✆ 98480 82879.

NALLAPADU ROAD

గుంటూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం రోడ్డు, సాయిబాబా గుడి దగ్గర, అపార్ట్మెంట్, 1స్ట్ ఫ్లోర్, 3B/R, 1528 Sft, గృహప్రవేశానికి సిద్ధముగా ఉన్న, ఈస్ట్ ఫేస్ ఫ్లాట్ అమ్మబడును. # 94400 53007.

INNER RING ROAD



TENALI

తెనాలి కొత్తపేట LIC ఆఫీసు ఎదురుగా తూర్పుఫేస్ 130 గ॥లో నూతనంగా నిర్మించిన G+4 నందు 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 90329 95995.

GENERAL

Ready to occupation full finished 2BHK flat's, Green park apartment, Nallapadu, 1230 sq.ft. All are E/F, Rera, SBI Approved, Cell: 97010 78858.

FLATS FOR SALE

గుంటూరు, నవభారత్‌నగర్ 4/3 నందు యాగంటి స్టైల్‌లో 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.402 (1900 Sft., North Face) అమ్మకమునకు కలదు. సంప్ర: 9059800006

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు యాగంటి మెడోస్‌లో 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.204 (2470 Sft., East Face) అమ్మకమునకు కలదు. సంప్ర: 98486 16996

SV ADS

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీటూ ఆక్యుపై 3BHK-2400 Sft, 2BHK-1150 sft ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం. 94909 60449.

గుంటూరు, JKC కాలేజీ రోడ్డు, విజయపురి కాలనీ, 7 వ లైన్, సీతరామా సిల్వర్స్ అపార్ట్‌మెంట్, 2 BHK, 1242 S.Ft., కారు పార్కింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 98485 29738.

రెడీ టు ఆక్యుపై డూప్లెక్స్ (3BHK)-1690, 2BHK-845, 1200 sft ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ఆర్టీసీ కాలనీ గుంటూరు. Ph: 9701162258, 7569916405.

బృందావన్‌గార్డెన్స్ 4వ లైను శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (2295 Sft) డీలక్స్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 94934 45666.

శ్యామలానగర్ మెయిన్‌రోడ్డు రిక్రూట్‌మెంట్ ఆఫీస్ దగ్గర యోగేష్ ఎస్టేట్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (2160 Sft) డీలక్స్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకం. 94934 45666.

గుంటూరు టౌన్ ఇన్నర్ రింగ్‌రోడ్డు YSR బొమ్మ దగ్గర హంసిని ఎన్‌క్లేవ్‌లో west facing Flat No.202, 1220 s.ft. గల Flat అమ్మబడును. Cont: 97015 41491.

గుంటూరు అరండల్‌పేట 5/3లో చుక్కపల్లి టవర్స్ 2nd ఫ్లోర్ 501 చ॥అ॥ మంచి కండిషన్‌లో ఉన్న సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. Ph: 98493 38355.

నాగార్జున యూనివర్శిటీ దగ్గర, రెయిన్ ట్రీ పార్క్, వాల్ నెట్ అపార్ట్‌మెంట్‌లో, 2 B/R ఫ్లాట్ (1204) అన్ని సౌకర్యములతో అమ్మబడును. ధర: 50 లక్షలు. ✆ 78933 10948, 90004 30155.

గుంటూరు, చంద్రమౌళి నగర్ 7/3 నందు స్వాతి ఎవెన్యూలో, 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 402, (1050 SFT) వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 93915 40788.

గుంటూరు, చంద్రమౌళినగర్ పోస్టాఫీసు ప్రక్క లైనులో సాయిఆదిత్య స్కూల్ ప్రక్కన, సాయి భీమినేని టవర్స్ నందు 2BHK, 1100 Sft 1st ఫ్లోర్‌లో ఫ్లాట్ అమ్మకం కార్ పార్కింగ్ కలదు. నోబ్రోకర్స్. 98481 48728.

గుంటూరు, ఉద్యోగ నగర్ 3వ లైన్ (SVN కాలనీ EXTN) శ్రీ వెంకట సాయి ఆర్కేడ్, 2వ ఫ్లోర్‌లో 1875 SFT, నార్త్ ఫేస్, న్యూ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 94412 55445.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటి గోరంట్ల యాదవులపాలెం సాయిసాధా అపార్ట్‌మెంట్ రోడ్డు 215 చ॥గ॥ 2BHK, 3BHK పడమర ఫేస్ న్యూ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్, మున్సిపల్ వాటర్, బ్యాంక్‌లోన్ 98495 10021.

ARUNDELPETA

గుంటూరు అరండల్‌పేట 16/2 లో డోర్ నెంబర్: 6-16-11, 123 చ॥గ॥లలో 3 అంతస్తుల ఉత్తరం ఫేసింగ్ బిల్డింగ్ అమ్మబడును. రేటు: 2 కోట్లు+ ✆: 98661 21632.

BAPATLA

బాపట్ల, Old బస్‌స్టాండ్ దగ్గర, పాత పెట్రోల్ బంక్ ఎదురు వీధి, కోట వారి వీధి, D.No: 6-6-14, 250 చ||గ|| పాత ఇల్లు అమ్మకానికి కలదు. 70860 67788, 94409 99280.

BRODIPET

బ్రాడీపేట 5/21, పడమర+ఉత్తరం కార్నర్ (21X48) ఫేస్, 118 గ॥, క్రింద 2BHK+ పైన రేకుల ఇల్లు. 16 వేలు అద్దె వచ్చు ఇల్లు అమ్మబడును. 85 LK. 94402 63600.

KOTHAPETA

గుంటూరు, కొత్తపేట, శివాలయం ఎదురు వీధి Dr.No: 12-14-7, ఉత్తరం ఫేసింగ్, 184 చ॥గ॥ స్థలములో 2 బిల్డింగులు కలిగి అమ్మకానికి కలవు. 99855 11611.

TENALI

తెనాలి దగ్గర సోమసుందరపాలెం మెయిన్‌రోడ్డులో 230 గజాలు (G+2) ఇల్లు అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించండి. ✆ 94409 87060, 92484 97778.

తెనాలి: అంగలకుదురు రైల్వేగేటు దగ్గర 113 గ॥లోని పడమర ఫేసింగ్ డాబా యిల్లు CRDA అప్రూవ్ ప్లాన్‌తో అమ్మబడును. లోన్ సౌకర్యం. ✆: 97046 99997.

VIDYANAGAR

గుంటూరు సిటీ హౌసింగ్ బోర్డు 1006 sft ఫ్లాట్ 36 ల, విద్యానగర్ వైశ్యబ్యాంక్ కాలనీలో 3500 sft డూ.హౌ. 1.75 Cr & పొత్తూరు NH16 దగ్గరలో 2600 sft డు.హౌ. 2cr. 99669 60009.

GENERAL

అచ్చంపేట దగ్గరలో 3 సెంట్ల స్థలంలో తూర్పు, ఉత్తరం ఫేసింగ్‌లో, మెయిన్ రోడ్ ఆనుకొని డాబా ఇల్లు అమ్మకంనకు కలదు. ✆ 83328 22388, 94943 83812.

గుంటూరు జిల్లా, పెదనందిపాడు (మం), పెదనందిపాడు గ్రామంలో, 5 గదుల డాబా ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 70139 51592.

అతి తక్కువ ధరలో హైవేకి అతి దగ్గరగా 137 గజాల 2 BHK ఇల్లు, 2 షాప్స్, G+1 ప్లాన్‌తో అమ్మబడును. చంద్రబాబునాయుడు కాలనీ, 1st Line Last. ✆ 99594 50665.

85గజాల స్థలములో 2 గదుల తూర్పుఫేసింగ్ రేకుల ఇల్లు అమ్మబడును. చందన బ్రదర్స్ వెనుక సందులో గుంటూరు. ✆ 98482 67598.

సత్తెనపల్లి టౌన్ మున్సిపల్ ఆఫీస్ ఎదురు సందులో 75 గ॥ల ఉత్తర ఫేస్ గల 2 అంతస్తుల డాబా యిల్లు అమ్మబడును. (36 అ॥ పొడవు 18 అ॥ వెడల్పు) Ph: 98491 84017.

గుంటూరు బ్రాడీపేట 2/21లో 52 లక్షలకే 65 గజాల G+1 ఇల్లు 4 రోడ్ల జంక్షన్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 93810 60509, 95153 85664.

హైదరాబాద్, పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ సేల్, 4.5 ఎ॥ లగ్జరీ పార్క్, లక్ష SFT లగ్జరీ ప్రీమియం క్లబ్ హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph.9666685222.

గుంటూరు, నందివెలుగు రోడ్డులో రైల్వేగేట్ దగ్గర 500 చ॥గ॥, G+1, కమర్షియల్ బిల్డింగ్ 5,000 చ||అ||, 3 ఫేజ్ పవర్, మున్సిపల్ నీరు, బిల్డింగ్ అమ్మబడును. ✆ 94402 57131.

LAND FOR SALE

GENERAL

25 Acers Farm Land Sale @ Piduguralla A.P (Amaravathi) 18 Lakhs per Acer. Cont: 9908228185.

గుంటూరు, పేరేచర్ల ఎస్సార్ పెట్రోల్ బంకుకి ఆనుకుని ల్యాండ్ కన్వర్షన్ చేసిన ఎ 1.30 సెంట్లు కమర్షియల్ స్థలం అమ్మబడును. సెంటు: 5 లక్షలు. బోర్, కరెంట్ వసతి 99895 91949.

NH-16 సమీపంలో కేర్ డెంటల్ కాలేజ్ వెనుక, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతితో (LP No.7/15) అభివృద్ధి పరచి, ప్రతిపాదిత ORR ను ఆనుకొని 5,780 చ.గ. వెంచర్ అమ్మకమునకు కలదు. సంప్ర. 99597 77928, 89783 69494.

10 సెంట్లు స్థలం అమ్మబడును. (45x96) తూర్పు ఫేసింగ్, 18 అడుగుల రోడ్, వైస్‌రాయ్ హోటల్ ప్రక్కన, రేపల్లెపట్నం నుంచి పెనుమూడి వెళ్ళే రోడ్డు. Ph: 9505885993, 9393107955.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు to అమరావతి రోడ్డు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర మరియు తాడికొండ X రోడ్స్ దగ్గరలో CRDA & RERA అప్రూవ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కొరకు సంప్ర 97014 86924.

BAPATLA

చీరాల, హరిప్రసాద్‌నగర్, రైల్వే స్టేషన్ దగ్గరలో అన్ని సదుపాయాలు, ఇళ్ళు ఉన్న మంచి కాలనీలో 8 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకానికి కలదు. Ph:9618306469.

NALLAPADU ROAD

గ॥ రూ 7 వేలకే CRDA + Rera అప్రూవల్ తో AP రాజధాని అవుటర్ రింగ్ రోడ్డుకి దగ్గరగా, గ్రేటర్ గుంటూరు అమీనాబాద్‌లో 135 గ॥ నుండి ప్లాట్స్ కలవు. 75% బ్యాంక్ లోన్. 86865 62888.

గుంటూరు, ఆదర్శనగర్ నల్లపాడు రోడ్డు నుండి CH పేట రోడ్డు వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డు పడమర ఫేసింగ్ 69X104 కొ॥, 815 చ॥గ॥ ఖాళీ స్థలము అమ్మబడును. (కళ్ళం అంజిరెడ్డి గారి గూడెం ప్రక్కన) 80743 37884.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్, మధురనగర్‌లో 200 చ॥గ॥ (33.6X54 కొ॥), వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓనర్ No 90148 26993.

PATTABHIPURAM

గుంటూరు, శ్యామలానగర్ 12వ లైను పైన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన 215 చ॥గ॥ (54X36 కొ॥) తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ✆ 98489 95914.

TENALI

తెనాలి, పెదరావూరు ZP హైస్కూల్ రోడ్ వరాల సాయిమందిరం వెనుకరోడ్‌లో పడమర ఫేస్ 370 గ|| & పశువుల ఆసుపత్రి బజార్‌లో దక్షిణంఫేస్ 312 గ॥ స్థలాలు అమ్మకం. ✆ 89196 10032, 94400 32270.

కొల్లిపర తూములూరు జంక్షన్ నుండి కొల్లిపర వెళ్ళే మెయిన్‌రోడ్ ఆనుకొని పెట్రోల్ బంక్ ఎదురుగా 30 అ॥ రోడ్డు, చుట్టూ ఇళ్ళుతో అన్ని దిక్కుల ఫేసింగ్‌తో 200, 250 గ॥ ప్లాట్లు కలవు. ✆ 80747 88127.

VIDYANAGAR

280 చ॥గ॥ స్థలం అమ్మబడును. సప్తగిరి అపార్ట్మెంట్ పక్కన, లిటిల్ ఫ్లవర్ స్కూల్ Opp రోడ్డు, విద్యానగర్ 1st లైన్, గుంటూరు. 96663 43336.

GENERAL

Guntur to Vijayawada Highway Rain Tree Building Opposite, 460 Sq.Yds. Highway 4th Site. Cont: Direct Owner Venkatesh - 9705999995.

తాడికొండ నుండి తుళ్ళూరు వెళ్ళే మార్గంలో 180 గజాలు CRDA అప్రూవ్ ప్లాట్ అమ్మకమునకు కలదు. గజం @16,500/- లు. సంప్ర ✆ 85001 83894.

చిలకలూరిపేట - బైపాస్ రోడ్డుకు చేరువలో, రామ్ శ్రీ అపార్ట్‌మెంట్స్‌కు వెనుక వైపు "అప్రూవ్ లే అవుట్" పడమర ఫేస్ 256 చ॥గ॥ ప్లాట్ నెం - 16 అమ్మకము. Ph: 98663 50527.

చీరాల - ఉడ్ నగర్‌లో ఇండ్ల మధ్యలో తక్షణమే నిర్మాణానికి అనువైన 6 సెంట్లు ఖాళీ స్థలము మున్సిపల్ వాటర్ కనెక్షన్‌తో అమ్మకమునకు కలదు. ✆ 98489 11566.

గుంటూరు బస్టాండ్ దగ్గర RT C కాలనీ Extn. అయ్యప్ప నగర్ 1వ లైను నందు 266.66 Sq.yds (40X60) అమ్మబడును. సౌత్ ఫేస్, క్లియర్ టైటిల్ 98494 20824.

చిలకలూరిపేట నరసరావుపేట హైవేలో కావూరు పెట్రోల్ బంక్ ఎదురు, లింగం గుంట్ల నందు DTCP అప్రూవల్ ప్లాట్లు మరియు మార్కాపురం వద్ద ఫామ్ ల్యాండ్స్ తక్కువ ధరలో కలవు. సంప్ర. 93915 26523.

AP రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న రెసిడెన్షియల్ & కమర్షియల్ ప్లాట్లు కొరకు సంప్రదించగలరు. ✆ 92472 41154.

ORR+ అమరావతి - అనంతపూర్ ఎక్స్‌ప్రెస్ హైవే+ హైదరాబాద్ వెళ్ల 3 హైవేల జంక్షన్ వద్ద 25 ఎకరాల CRDA అప్రూవ్ లే-ఔట్‌లో, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో ప్లాట్స్ కలవు. చ.గ.రూ.7,000/- వరకు బ్యాంక్‌లోన్ సౌకర్యం. 80198 62508.

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డుకి 1 K.M దూరం, అమరావతి రోడ్డు గోరంట్ల సెంటర్‌కి 1.5 KM దూరంలో CRDA అప్రూవల్ Open ప్లాట్స్ కలవు. గజం: 23 వేలు. 99662 01478.

గుంటూరు సిటీ, అరండల్‌పేట 1/3వ లైన్‌కి 60 అ॥ల రోడ్ ఫేసింగ్‌తోను మరియు 2/3 లైన్‌కు 33 అ॥ల రోడ్ ఫేసింగ్ గల 45X90 కొలతలతో ఖాళీస్థలం అమ్మకానికి కలదు. ✆ 93939 37179.

గుంటూరు, నందివెలుగురోడ్డు, 120 అ "మెయిన్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి గుడి ఎదురు, 136 చ॥గ॥, (కొ॥ వె॥ 16X లో॥ 65) ఉత్తరం ఫేస్ స్థలం అమ్మబడును. గ॥ 50,000/-. 83285 65074.

గుంటూరు JKC కాలేజీకి, అతి దగ్గరలో 273 చ||గ|| ఖాళీ స్థలం అమ్మకం. కాంపౌండ్ వాల్ & గేట్ కలవు. వెంటనే సంప్రదించండి. ✆ 90002 22989.

గుంటూరు, RTC కాలని మెయిన్‌రోడ్డు, భాష్యం స్కూలు ఎదురు 60 అడుగుల రోడ్డు ఉత్తరం ఫేసింగ్ కమర్షియల్ 225 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. ✆: 94417 17250.

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్లలో పంచాయతీ ఆఫీసు ఎదురు లైను ఇళ్ళు మధ్యలో 450 గజాల స్థలం మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. 75699 85166.

దసరా ఆఫర్ రిజిస్ట్రేషన్ ఫ్రీ గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్ల నందు 400 చ॥గ॥ ఉత్తరం పడమర కార్నర్ ప్లాట్, 200 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ ఉడా అప్రూవల్ కలిగిన ప్లాట్ అమ్మకం. 95157 14607.

కొండవీడు - బోయపాలెం. ఇన్వెస్ట్ మెంట్ కోసం. CRDA అప్రూవ్ ఫ్లాట్స్ రెంటల్ డిమాండ్ ఉన్న అద్భుతమైన ఏరియా. ప్రతి ఒక్కరు కొనగల అనుకూలమైన రేటు. చ.గ.రూ.8,500/-లకే. 93900 37605.

కొలనుకొండ, వడ్డేశ్వరం, KL యూనివర్సిటీ దగ్గర తూర్పు ఉత్తర ఫేసులలో అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైన 600 గజాల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 93904 78375, 94408 64195.

తాడికొండ CRDA అప్రూవ్డ్ మెగా వెంచర్స్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్. 250 గజాల ఈస్ట్ ఫేస్ ప్లాట్స్, 183 గజాల వెస్ట్ ఫేస్ ప్లాట్స్ అమ్మబడును. సం॥ 73962 46599.

గుంటూరు జిల్లా పెదకాకాని మం, వెనిగళ్ళ గ్రా 6 సెంట్లు తూర్పు+ఉత్తరం ఇళ్ళ స్థలం, రాజధాని, అమరావతి, లింగాపురం ఊరిలో 1వ" పొలం, నరుకుళ్ళపాడు 150 గ॥ స్థలం అమ్మబడును. 92467 64887.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు
గుంటూరు, ఆర్.టి.సి. బస్టాండుకు దగ్గరలో నందివెలుగు రోడ్డులోని వస్త్రలత కాలనీ, 120 అ॥ మెయిన్‌రోడ్డు ఫేసింగ్ 3354 చ॥ గజాల కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు.
✆9493445666

SHOP FOR SALE

GENERAL

Guntur Arundelpet 9/3 లో south facing new commercial space అమ్మబడును. Ph: 9885796021, 8500445720.

LEASE

GENERAL

పల్నాడు జిల్లా, నరసారావుపేట రావిపాడు రోడ్‌లో కమ్మ హాస్టల్ ఎదురుగా గల 26 సెంట్ల ఖాళీ స్థలం లీజుకు ఇవ్వబడును. సంప్ర: 9848159618.

LEASE/ RENT

GENERAL

గుంటూరులోని కొరిటెపాడు సాయిబాబా రోడ్‌లో చైతన్యపురి 4వ లైన్‌లో ఉత్తరం ఫేస్ గల 7 1/2 సెంట్ల ఖాళీ స్థలం అద్దెకు ఇవ్వబడును. సెల్: 94911 20008.

కోటి కాంప్లెక్స్ మొత్తం 4 ఫ్లోర్లు + సెల్లార్ ప్రతి ఫ్లోర్ 2500 Sft ప్రసన్నాంజనేయ స్వామి గుడి ప్రక్కన మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్ రైల్వేగేటు దగ్గర, గడ్డిపాడు, గుంటూరు-1, ✆ : 93466 65750, 81259 30785.

స్కూల్ & కాలేజీ బిల్డింగ్ లీజుకు
గుంటూరుకు అత్యంత చేరువలో నూతనంగా CBSE స్కూల్ మరియు కాలేజీల కొరకు, అన్ని రకముల అనుమతులకు అనుగుణంగా నిర్మించిన భవనములు (55,000 చదరపు అడుగులు) అన్ని సదుపాయాలతో 5 ఎకరాల విస్తీర్ణంలో లీజుకు ఇవ్వబడును.
☎ : వివరాలకు : ☎
94408 40509
93478 76171
94948 05749

TO LET

3 Bed Room - 3000 S.Ft. Furnished a House with 24 Hours Water & Double Car Parking is Available for Rent in Siddhartha Nagar, 2nd Ln., Guntur. Ph: 89789 74666.

3bhk, Suryachandra Apartments, Brodipet, 1/17, Guntur. Cell No: 98499 55036 Tolet.

New 2.5 BHK; 1st Floor Perfect Vastu Flat for Rent in Rohani Residency 1st Ln, Sri Krishna Devaraya Nagar, Near LIC Colony, Guntur. Rent Rs: 13,000/-. ✆ 99086 52361 & 94931 92362.

Premium new 3BHK with Separate Puja Room, Cupboards, Ceiling work. First Floor, Near to LVR Club, Mourya Hotel. Rent 24000, negotiable. Guntur. ✆ 98853 70696.

Chandramouli nagar 7/3, Guntur, 3 BHK Flat/ Srinivasam Apt. Rent 23K. Cont: 99855 71111.

3BHK లగ్జరీ ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును గుంటూరులోని ఎల్.ఐ.సి కాలనీ రెండవ లైను ఆర్.కె రెసిడెన్సీలో. Ph: 9848543217.

గుంటూరు, లాల్‌పురం పక్కన, భవానిపురం కాలనీ (భారతీయ టౌన్‌షిప్‌లో) 2 B/R ఫ్లాట్స్-2, 1st ఫ్లోర్ 8,000/-, 2nd 7,000/-. ఇల్లు అద్దెకు ఇవ్వబడును. 99635 00463.

విజ్ఞాన్ యూనివర్శిటీ మరియు D.V.C. హాస్పటల్ వడ్లమూడి రోడ్డులో జీవనరాగము అనే అన్నివసతులు గల ఇల్లు (Suite: 39) 39 నెంబరు అద్దెకు కలదు. 98664 86780.

గుంటూరు, శ్రీనివాసరావు తోట, వెంగళరావునగర్, Dr. No. 84-30-2552, మద్ది విజయలక్ష్మి నిలయం 2 BHK, 1st ఫ్లోర్ & 2nd ఫ్లోర్, ఈస్ట్ & వెస్ట్ ఫేస్ అద్దెకు కలవు. 78293 33329.

గుంటూరు, శ్యామలనగర్ 3వ లైన్ X టెన్షన్, బాలకుటీర్ స్కూల్ దగ్గర ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్, ఈస్ట్ ఫేస్, 2B/R అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. 77021 23808.

గుంటూరు, చంద్రమౌళినగర్ 6/2వ లైన్, యోగేష్ రెసిడెన్సీ, 4th ఫ్లోర్, ఫ్లాట్ No 12, 3B/R, ఫుల్ ఫర్నిష్డ్ కార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. 99499 92597, 99599 52650.

గుంటూరు, శ్యామలనగర్, 11 వ లైన్‌లో లగ్జరీ A/c, 3BHK, డూప్లెక్స్ బిల్డింగ్ 3500 Sft ఫర్నిచర్ మరియు అన్ని వసతులతో అద్దెకు కలదు. 89199 37765.

గుంటూరు, నవభారత్‌నగర్ 1/3 వ లైన్, ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్, 2B/R కార్ పార్కింగ్, మంచి నీరు వసతితో అద్దెకు కలదు. 73821 56409.

గుంటూరు, విద్యానగర్ 1/3వ లైను, కమలేష్ ఎస్టేట్, ఫ్లాట్ నెం.8, 3BHK, 3A/C, కార్ పార్కింగ్ సౌకర్యంతో ఫ్లాట్ అద్దెకు కలదు. 99590 60099, 98666 56251.

గుంటూరు సిటీ నెహ్రూనగర్ 5వ లైను డోర్.నెం: 8-6-102 నందు గల డూప్లెక్స్ ఇల్లు నెలకు రూ|| 30,000/- అద్దెకు ఇవ్వబడును. ✆ 99598 17484.

SVN కాలనీ ఎక్స్టెన్షన్, తారకరామా నగర్ 2వ లైన్ SR Elite అపార్ట్మెంట్ నందు 4BHK (2890 Sft) వెస్ట్ ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ 3rd ఫ్లోర్‌లో అద్దెకు కలదు. 94910 34747.

2BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్‌లో అద్దెకు ఇవ్వబడును. 1/12B బ్రాడీపేట, గుంటూరు. ✆ : 99595 30712.

గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్ దివ్యశ్రీ అపార్ట్మెంట్, ఫ్లాట్ no 404, వెస్ట్ పేస్, సింగల్ బెడ్‌రూమ్ అద్దెకు కలదు. 81212 31470, 85007 17895.

గుంటూరు 6/19 బ్రాడీపేట సత్యా క్లాసిక్ అపార్ట్‌మెంట్ నందు 3rd ఫ్లోర్‌లో F.N:- 301 3BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ అన్ని వసతులతో అద్దెకు కలదు. ✆ 99890 33318.

గుంటూరు, చంద్రమౌళీనగర్ 6/3, ఇండిపెండెంట్ హౌస్ డోర్ నెం. 25-5-210 గ్రౌండ్ ఫ్లోర్ 3BHK, 1600 Sft తూర్పు ఫేసింగ్ కార్‌పార్కింగ్ కలదు. అద్దెకు ఇవ్వబడును. ✆ 99631 52818.

COMMERCIAL

Commercial Space for Hostel, Schools, Banks, Offices, Institutes. Ground, 1st, 2nd Floors, 2/10, Line, Brodipet, Guntur. 98492 22798, 98499 16544.

గుంటూరు చిల్లీస్ రెస్టారెంట్ వెనుక శ్రీరామ్ నగర్ 2 వ లైను నార్త్ ఈస్ట్ ఫేసింగ్ 700 చ||గ|| స్థలము నర్సరీ, గోడౌన్ కొరకు అద్దెకు ఇవ్వబడును. ✆ 97019 99545, 94904 85878.

గుంటూరు; పట్నంబజార్; మెయిన్‌రోడ్డు; పెట్రోల్ బంక్ దగ్గర (DBS బ్యాంక్ బిల్డింగ్) - 1650 Sft; గ్రౌండ్ ఫ్లోర్ బ్యాంకులకు/ ఆఫీసులకు/కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. ✆ 98486 14420.

బిల్డింగ్ అద్దెకు కలదు: PLACE PERE CHERLA RING, Sattenapalli Road, 3 Floors each floor 800 sft Granite Flooring with Lift, Office/ Shop/ Showroom/ Clinic. ✆ 98481 30255.

సాంబశివపేట 2వ లైనులో opp మహిళా B.Ed కాలేజి గ్రౌండ్ Ist, 2nd ఫ్లోర్స్ 4500 sft స్కూల్స్‌కు ఆఫీసులకు, హాస్పటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 98854 98159, 99633 32226.

గుంటూరు, అరండల్‌పేట 8/1వ లైన్‌లో, కమర్షియల్ బిల్డింగ్ 1 st & 2 nd ఫ్లోర్ సుమారు ఒక్కొక్క ఫ్లోర్ 1100 sft ఆఫీస్‌లకు మరియు సెల్లర్ గోడౌన్ అద్దెకు కలవు. 98481 21169.

తెనాలి కొత్తపేట SBI రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 2000 sft, 1st, 2nd, 3rd ఫ్లోర్స్ ఒక్కొక్కటి 3000 sft సెల్లార్ పార్కింగ్‌తో మొత్తంగా/ విడివిడిగా అద్దెకు ఇవ్వబడును. ✆ 78715 04555.

గేదెలపొరం, తెనాలి దగ్గర కఠెవరం నుండి కోపల్లె వెళ్ళు రోడ్డు ప్రక్కనే ఎ॥ 1.25 మెరక పొలం చుట్టు ఫెన్సింగ్, 2 పెద్ద షెడ్లు, బోరు, 24 గం॥ కరెంటుతో ఉన్నది గేదెలు, కోళ్ళు, గొర్రెలు, కుందేళ్ళు పెంపకానికి అద్దెకు. ✆ 98667 32178.

గుంటూరు బ్రాడీపేట 4/11లో తూర్పు ఫేసింగ్ 1st Floor 1600 చ॥అ॥ RCC బిల్డింగ్ Hostels/Offices గాని అనువైనది. Ph: 70321 37583.

తెనాలి మండలం, నంది వెలుగులో మెయిన్‌రోడ్డు ఫేసింగ్ గల సుమారు 5000 చ॥అ॥ విస్తీర్ణం గల 4 అంతస్తుల బిల్డింగ్ హాస్పిటల్స్, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు మరియు రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 9866045559.

గుంటూరు, పట్టాభిపురం షాదీఖానా రోడ్‌లో లక్ష్మీ విశ్వనాథ్ సూపర్‌బజార్ పైన 1st & 2nd ఫ్లోర్ కమర్షియల్ స్పేస్ (16X40 కొ||) ఒక్కొక్కటి 640 Sft అద్దెకు కలవు. 94900 56388.

గుంటూరు అరండల్‌పేట 3/2 జైన్ టెంపుల్ ప్రక్కన నార్త్‌ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 94407 68104.

గుంటూరు; లాలాపేట చందన బ్రదర్స్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ 800 Sft & 1వ ఫ్లోర్‌లో 800 Sft (క్రింద పైన కలిపి) షాపు/షోరూంకి అద్దెకు ఇవ్వబడును. Ph: 99486 77800.

గుంటూరు శంకర్ విలాస్ సెంటర్ నందు 2500 Sft & షాపులు అద్దెకు & అగతవరప్పాడు 4.40 Ac పొలం అమ్మకమునకు కలదు. 94402 64541, 94403 88471: 93465 73583.

గుంటూరు, అరండల్‌పేట, 9/5 లైన్ నందు 750 Sft గోడౌను అద్దెకి కలదు. సంప్ర॥ 94405 18653.

గుంటూరు, జిన్నాటవర్ ఎదురు, సెంట్రల్ కేఫ్ లాడ్జ్‌లో కింద భాగం బార్ కి, వైన్‌షాప్‌కి, హోటల్‌కి, TV షోరూంకి, లాడ్జ్ కూడా అద్దెకు కలదు. ✆: 0863 2222755, 97019 51555.

గుంటూరు, లాలాపేట, పెద్దపులి సందు, ఖాజా కాంప్లెక్స్, 1st ఫ్లోర్, 20x20 కొలతలు గల కమర్షియల్ షాప్స్ అద్దెకు కలవు. 98482 76193, 87909 94303.

బ్రాడీపేట 6/19 లోని 8 గదులు గల కమర్షియల్ భవనము మరియు వెయ్యి గజాల ఖాళీ స్థలము అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. సంప్రదించు నంబరు: 9394193942.

JOBS

Wanted Field Assistansts for Banking work. Guntur local Male persons only: 63095 33476.

Wanted Lab Technician (Hematology), Nurses, Bus Drivers, Security Gurards, and Gardening Workers to work in Sibar Institute of Dental Sciences, Guntur, Interested Persons may call on 98488 85651.

Required exp Marketing Candidates in Construction Field. Salary - Min 20K + TA + DA + Incentive Exp. - Min 2 Years Gender: Male. 99663 84666, 96188 88036.

Lady Accountant: Office at Brundavan Gardens, Guntur. Work Timings: 10.30 A.M. to 7 P.M. Send Resume to Ph: 93951 05875 & 94406 05875.

WANTED Physics teachers 6 to 9th Olympiad foundation course (after noon session only) Katuri Public School Lalpuram. Con: 94901 14496 - 94908 48753.

Wanted ANM-2, Male Nurse-1, Diploma Pharmacy-1, Receptionist (F)-1 to Sri Lakshmi Nursing Home, Amaravathi Road, Naidupet 3rd line, Guntur. 0863 2335507. Interviews at 6.30 PM.

Wanted Electricians & Welders Narasaraopet/ Chilakaluripet Local Persons only. Cont: 90597 28611, Mail: nikamjobs@gmail.com.

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, Auto CAD, 3DS Max, Revit, Catia, Spoken English. Ph: 82971 81899.

Wanted Qualified & Experienced academic Incharges, Teachers for I to V Classes all Subjects, PET & Receptionist (with computer knowledge) Sumedha High School, NGGO's colony, Guntur. 94408 84154.

TADEPALLI TVS showroom requires fresh & exp Service, Sales TL, Exec's, tele - callers, computer operators. Sal: 12k+. Ph: 91331 98889.

గుంటూరులోని ప్రముఖ యాడెజెన్సీ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఫోటోషాప్ కొరల్‌డ్రా డిజైనర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సం॥ 99883 99499.

గుంటూరు, కొత్తపేటలోని ప్రముఖ స్కాన్ సెంటర్లో కంప్యూటర్ నాలెడ్జ్ నందు అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. 70135 30866, 79956 69966.

మంగళగిరి, తెనాలి రోడ్డు, hp పెట్రోల్ బంకు పక్కన ఇన్నర్ వేర్‌షాప్‌లో పనిచేయుటకు సేల్స్ మెన్/ సేల్స్ గర్ల్ కావలెను. 83674 66789.

ప్రముఖ మహేంద్ర జనరేటర్ కంపెనీ VJA + గుంటూరు నందు పనిచేయుటకు 10th, Inter, Degree, ITI/ Diploma, Mechanical/ Electrical చదివిన యువకులు & అనుభవం కల లేడీ టెలీకాలర్స్ (విజయవాడలో) కావలెను. ✆ 99488 99699, 98496 51444.

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

ఫ్రీ కోచింగ్, టెన్త్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదివిన స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ DCA, DTP, టాలీ, C, జావా, పైథాన్ ఫ్రీగా నేర్పి జాబ్ ఇవ్వబడును, బ్రాడీపేట, గుంటూరు. 86390 24439.

గుంటూరు, అమరావతి రోడ్‌లో కోనసీమ కట్స్ మీట్ స్టోర్ నందు షిఫ్ట్ పద్ధతి పనిచేయుట క్లీనింగ్ వర్కర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 81433 91111.

కొత్త కారుకు ఎటువంటి దురభ్యాసాలు లేని ఆరోగ్యవంతుడైన "మంచి డ్రైవర్" కావలెను. అర్హత: 10th పాస్, వ॥ 25 to 35 సం||లు సంప్ర|| Ph: 63017 16895.

గుంటూరు, IPD కాలనీ కమ్మ శేషయ్య గ్రౌండ్, కాటన్ & కాంట్రాక్టర్ క్లాస్ -1 ఆఫీస్ నందు పనిచేయుటకు GST, Tally లో అనుభవము గల అకౌంటెంట్ మరియు 10th క్లాస్ అర్హత కల్గిన డ్రైవర్ కావలెను. 94400 16464.

గుంటూరులో ప్రముఖ Chillies Export కంపెనీ నందు పనిచేయుటకు Tally & GST లో 5 సం॥ అనుభవమున్న Sr.Accountants (M/F) కావలెను. 80560 04856.

ప్రముఖ చిల్లీస్ ఎక్స్పోర్ట్ సంస్థ నందు పనిచేయుటకు 3 సం॥ల అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. 90147 42663, 77806 68407.

నిరుద్యోగులకు శుభవార్త ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును. ఆసక్తి కలవారు సంప్రదించండి. గుంటూరు. ఫోన్: 83284 60518.

గుంటూరు, 4/9, బ్రాడీపేటలో నూతనంగా ప్రారంభిస్తున్న జ్యూయలరీ షోరూం వారికి, ఇంటర్/ డిగ్రీ అర్హత, జ్యూయలరీ సేల్స్‌లో అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్/ గర్ల్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. 94416 66003.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

M.S.Office, Excel లో అనుభవం, ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 10-15 వేలు. ఆటోనగర్, తెనాలి. ✆ 94901 57852, 78158 29957.

తెనాలి మద్రాస్ ప్రీమియం కాఫీ షాపు గంగానమ్మపేట/ సుల్తానాబాద్‌లో పార్ట్/ ఫుల్ టైం చేయుటకు యువతీ, యువకులు కావలెను. 8 గం॥ డ్యూటి. ఆకర్షణీయమైన జీతం. ✆ 98851 25515.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

కేంద్రప్రభుత్వ రంగ సంస్థ నందు పనిచేయుటకు ITI చదివి వెల్డర్‌గా పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ట్రైనింగ్ ఇవ్వబడును. జీతం: 16,000/-. Ph: 98480 78290.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

గుంటూరులో ఇంటిపనికి ఆడమనిషి కావలెను. ఉచిత గృహ వసతి కలదు. సం॥ప్ర. 98491 33268 / 81061 93534.

పార్ట్ టైం అండ్ ఫుల్‌టైం World first International Couriers నందు డెలివరీ బాయ్స్ కావలెను. Ph: 77299 65094.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన రెస్టారెంట్ సూపర్‌వైజర్, మీల్స్ అసిస్టెంట్, వెయిటర్స్, క్లీనింగ్ బాయ్స్, కావలెను. ✆ 63050 54647.

బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

గుంటూరు, ఓల్డ్ క్లబ్ రోడ్‌లోని ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. జీతం: 8500/- ✆ : 93915 62589.

మెడికల్ షాపులో పనిచేయుటకు హెల్పర్ boy/girl కావలెను. అర్హత: 10th/ ఇంటర్. గమనిక: కనీసం 3 సం॥రాలు ఉండ గలిగే వారు మాత్రమే సంప్ర॥ గుంటూరు. ✆ : 99857 07135.

గుంటూరు సిటీలోనే హాస్పిటల్ నందు పనిచేయుటకు ANM (or) GNM Female నర్సులు కావలెను. నల్లచెరువు 7వ లైను 99859 33649.

రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్ గుంటూరు నందు పనిచేయుటకు మేనేజర్ (exp.2సం॥), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F, exp.2సం॥), మెకానిక్స్ (గుంటూరు, చిలకలూరిపేట, పొన్నూరు) కావలెను. ✆ 83416 22655, 81430 08501.

ఇంట్లోవుండి పేషెంట్స్‌ను చూసుకొనుటకు Female / Male హైదరాబాద్, విజయవాడలో కావలెను. జీతం 15 వేలు నుండి 20 వేలు 6 నెలలకు 15 వేలు బోనస్ ఇవ్వబడును. ✆ 90325 98983, 96180 47987.

గుంటూరులోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఎక్సెల్; ట్యాలీ తెలిసిన "అకౌంటెంట్ (M/F)" మరియు 2-3 సం॥లు ఆడిటర్ దగ్గర పనిచేసిన వారికి ప్రాధాన్యత కలదు. సంప్ర॥ Ph: 87902 33667.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP. మంచానున్న వృద్ధులు, పేషెంట్లను, బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

లేడి అకౌంటెంట్ గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన శాలరీ కలదు. సంప్ర: 92982 51344.

ఏటుకూరు రోడ్డు; పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ప్రత్తిమిల్లు కంపెనీలో పనిచేయుటకు "సూపర్‌వైజర్లు మరియు వేబ్రిడ్జి ఆపరేటర్లు" కావలెను. సంప్ర॥ 8.30 AM to 12.00. Ph: 98481 53901.

Boiler Operators (First Class) & Solvent Operators కావలెను. సంప్ర॥ అర్జున సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్రై॥ లి॥; పేరేచర్ల, Ph: 96662 99986.

గుంటూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ మరియు రిసెప్షనిస్ట్. రూమ్ సర్వీస్ బాయ్స్, వాచ్‌మెన్ కావలెను. సంప్ర: ✆ 97011 71116.

EAMCET - మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ చెప్పుటకు ఫ్యాకల్టీ కావలెను. సంప్ర. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801.

VODAFONE idea లో తెనాలి మరియు పరిసర ప్రాంతాలు మంగళగిరి మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్లు (M/F) కావలెను. జీతం - 12 వేలు + ఇన్సెంటివ్స్. ✆ 77991 22338, 99666 66573.

RAMCO engg co లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు ఎలక్ట్రికల్ సూపర్ వైజర్ కావలెను. 94402 60714.

ప్రముఖ Ltd, కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు టీమ్‌లీడర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు & టెలికాలర్స్ కావలెను. 9912887023/ 8341118364.

WANTED
Kusalava Hyundai Requires below people to work at Guntur Branch.
Sales Managers - 1 No's (3 -5 Yrs Exp in Sales)
Sales Consultants - 10 No's (1 - 2 Yrs Exp in Sales)
Send Your resume to
jd.i@kusalava.com
9550179110

FACULTY/ TEACHERS

NATCO School Of Learning Managed By Hippo Campus is Looking for Senior Teachers - Experience with CBSE and Good Communication Skills. Send your CV to 2401@hippocampus.in +91 81068 00119.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో హరికేన్ హెలెనా తీవ్రతకు ఇంటిపై పడ్డ భారీ వృక్షం

అమెరికాలో హెలెనా బీభత్సం.. 52 మంది మృతి

ఫ్లోరిడా: అతి తీవ్రమైన హరికేన్ హెలెనా ఆగ్నేయ అమెరికాలో విధ్వంసం సృష్టిస్తోంది. తుపాను కారణంగా కనీసం 52 మంది మృతి చెందినట్లు అధికారులు పేర్కొన్నారు. ఫ్లోరిడా, జార్జియా, నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, వర్జీనియా రాష్ట్రాల్లో కేటగిరీ- 4 హరికేన్ ప్రభావం అధికంగా ఉందన్నారు. హెలెనా తుపాను కారణంగా దాదాపు 52 మంది మృతి చెందగా.. అందులో ముగ్గురు అగ్నిమాపక సిబ్బంది, ఓ 89ఏళ్ల వృద్ధురాలు, ఒక మహిళ, ఆమెకు నెల క్రితం జన్మించిన కవలలు సైతం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జార్జియాలోని పలు ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఫ్లోరిడాలో తుపాను తీరం దాటేటప్పుడు గంటకు 225 కి.మీ. వేగంతో గాలులు వీచినట్లు అధికారులు పేర్కొన్నారు. అట్లాంటాలో 48 గంటల్లో 28.24 సెం.మీ.ల వర్షపాతం నమోదవగా.. 1886లో నమోదైన 24.36 సెం.మీ. రికార్డును బద్దలు కొట్టినట్లు తెలిపారు ఇదిలా ఉండగా.. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.


16 ఏళ్లకే ఉగ్రబాట

- 32 ఏళ్లకే హెజ్‌బొల్లాకు అధినేత
- కూరగాయల వ్యాపారి కుమారుడు నస్రల్లా ప్రస్థానమిదీ..

ఈనాడు ప్రత్యేక విభాగం

లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హెజ్‌బొల్లా అధినేత షేక్ హసన్ నస్రల్లా మృతి చెందాడు. మిలిటెంట్ సంస్థ అయిన హెజ్‌బొల్లాను నడిపించడంలో అతడిదే కీలక పాత్ర. దీంతో అతడిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ శుక్రవారం జరిపిన దాడిలో నస్రల్లాతోపాటు అతడి కుమార్తె మరణించింది. షియా మత పెద్దగా ఆ వర్గంలో గౌరవమైన సయ్యద్ పేరును కలిగి ఉన్న నస్రల్లా మరణం హెజ్‌బొల్లాకు భారీ దెబ్బే. పశ్చిమాసియాలో ప్రభావం చూపగల వ్యక్తిగా పేరొందిన నస్రల్లా బీరుట్ తూర్పు శివారు ప్రాంతంలోని బౌర్జ్ హమౌద్‌లో జన్మించాడు. బాల్యం అక్కడే గడిచింది. అతడి తండ్రి అబ్దుల్ కరీం ఓ చిన్న కూరగాయల దుకాణం నడిపేవాడు. తొమ్మిది మంది తోబుట్టువుల్లో పెద్ద వాడైన నస్రల్లా.. చిన్నప్పుడే మత విద్యను అభ్యసించాడు. ఇరాక్‌లోని నజాఫ్‌లో ఉన్న మత విద్యా సంస్థలో 3 ఏళ్లపాటు చదువుకున్నాడు. 16 ఏళ్ల వయసులోనే షియా పొలిటికల్, పారామిలిటరీ గ్రూప్ అయిన అమల్ ఉద్యమంలో చేరాడు. ఫాతిమా యాసిన్‌ను పెళ్లి చేసుకున్నాడు. అతడికి నలుగురు పిల్లలున్నారు.

ఇరాక్ నుంచి బహిష్కరణ



షియాల తరపున ఆందోళనల్లో పాల్గొంటున్నాడని పేర్కొంటూ నస్రల్లాను 1978లో సద్దాం హుస్సేన్ ఇరాక్ నుంచి బహిష్కరించాడు. అప్పుడే తన రాజకీయ మెంటార్ అబ్బాస్ అల్-ముసావీతో పరిచయం ఏర్పడింది. లెబనాన్‌ను ఇజ్రాయెల్ ఆక్రమించడంతో 1982 జూన్‌లో హెజ్‌బొల్లా ఏర్పాటైంది. అమల్‌లో పొందిన శిక్షణతో హెజ్‌బొల్లా బాధ్యతలను నస్రల్లా చేపట్టాడు. 1992లో ఇజ్రాయెల్ జరిపిన హెలికాప్టర్ దాడిలో ముసావీ మృతి చెందడంతో హెజ్‌బొల్లా అధినేతగా నస్రల్లా నియమితుడయ్యాడు. అప్పుడు అతడి వయసు 32 ఏళ్లు.

పవర్ బ్రోకర్‌గా..

లెబనాన్ రాజకీయాల్లో అత్యంత ప్రభావిత పవర్ బ్రోకర్‌గా నస్రల్లా ఎదిగాడు. ఆరోగ్యం, విద్య, సామాజిక సేవా కార్యక్రమాల్లో అతడిదే ఆధిపత్యం. ఇరాన్ ప్రాంతీయ శక్తిగా ఎదగడానికి సహకరించాడు. జెరూసలెంకు స్వేచ్ఛ కల్పించాలనేది అతడి లక్ష్యం. ఇందుకోసం యూదులంతా తమ స్వదేశాలకు వెళ్లి పోవాలని, అప్పుడు ఏకైక పాలస్తీనాలో ముస్లింలు, యూదులు, క్రైస్తవులు స్వేచ్ఛగా నివసిస్తారని అంటుండేవాడు. రాజకీయ, మిలిటెంట్ నేతగా ఎదిగిన నస్రల్లా.. లెబనాన్ సరిహద్దులు దాటి ప్రభావంచూపే నేతగా ఎదిగాడు.

■ దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఇజ్రాయెల్‌తో హెజ్‌బొల్లా చేసిన భీకర పోరాటాల తర్వాత నస్రల్లా పేరు అరబ్ దేశాల్లో మార్మోగింది. 18 ఏళ్లపాటు దక్షిణ లెబనాన్‌ను ఆక్రమించుకున్న ఇజ్రాయెల్ దళాలు 2000లో జరిగిన యుద్ధం తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాయి. నాటి పోరులో నస్రల్లా నేతృత్వంలో హెజ్‌బొల్లా కీలక పాత్ర పోషించింది. ఆ తర్వాత 2006లో లెబనాన్‌లో 34 రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్‌ను ఓడించడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. అప్పటి నుంచే ఇజ్రాయెల్‌కు బద్ధ శత్రువుగా మారాడు.

ఎప్పుడూ బంకర్లలోనే!

నస్రల్లాను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ అనేక సార్లు ప్రయత్నించింది. ఈ హత్యాయత్నాల నుంచి తప్పించుకునేందుకు అతడు ఎప్పుడూ బంకర్లలోనే ఉండేవాడంటారు. ఇప్పటికీ అతడి స్థిర నివాసం ఎక్కడదన్నది ఎవరికీ స్పష్టంగా తెలియదు.

ప్రాంతీయ యుద్ధభయం?

- మరింత తీవ్రం కానున్న ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా ఘర్షణ
- గట్టిగా మద్దతివ్వనున్న ఇరాన్!

హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా హత్యతో పశ్చిమాసియా ప్రాంతీయ యుద్ధం దిశగా పయనిస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి. హమాస్‌కు మద్దతుగా దాదాపు ఏడాదిగా ఇజ్రాయెల్‌పై పోరాడుతున్న బలమైన హెజ్‌బొల్లాకు నస్రల్లా మృతితో గట్టి దెబ్బ తగిలింది. దీంతో హెజ్‌బొల్లా మరింత తీవ్రంగా ఇజ్రాయెల్‌పై విరుచుకుపడే అవకాశముంది. దీనికి ఇరాన్ గట్టిగా మద్దతిచ్చే అవకాశముంది. నస్రల్లాకు లెబనాన్‌లోనే కాకుండా సిరియా, ఇరాన్‌లలోనూ మద్దతుంది. ఇది ప్రాంతీయ యుద్ధానికి దారితీసే అవకాశముందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

■ ప్రాంతీయ యుద్ధంలో ఇరాన్ పాల్గొనే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంత రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

■ ఇజ్రాయెల్‌పై యెమెన్, లెబనాన్, సిరియా తీవ్రంగా విరుచుకుపడే అవకాశముంది. ఈ దాడులకు ఇరాన్ అండగా నిలవనుంది.

■ ఇరాన్‌ను బలహీనపరచాలనే లక్ష్యంతో ఉన్న ఇజ్రాయెల్.. దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని చూస్తోంది. తద్వారా అమెరికాను రంగంలోకి దింపాలనేది దాని వ్యూహం.

■ ప్రత్యర్థులు అణు బాంబులను వినియోగించే దాకా ఇరాన్ వాటిని ప్రయోగించే అవకాశం లేదు. ఎందుకంటే ఆ దేశం దగ్గర అవి ఉన్నాయా లేదా అనేది తెలియడం లేదు. ఈ విషయాన్ని తెలుసుకోవాలని ఇజ్రాయెల్ కూడా ప్రయత్నిస్తోంది.



ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో శనివారం ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నిరసనకారులు

బలంగానే హెజ్‌బొల్లా

ఇటీవల హెజ్‌బొల్లా కీలక కమాండర్లలో దాదాపు అందరినీ ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. అయినా ఇంకా చాలా మంది ఆ మిలిటెంట్ సంస్థలో ఉన్నారు. ఆయుధాలను ఎలాగూ ఇరాన్ సరఫరా చేస్తుంది. గైడెడ్, దీర్ఘ శ్రేణి క్షిపణులు దాని దగ్గర ఉన్నాయి. ఇజ్రాయెల్ సైనిక, పౌర లక్ష్యాలను అది దెబ్బ తీయగలదు. గతంలోనూ దాడులతో ఇజ్రాయెల్‌ను దెబ్బతీసింది. ఉత్తర ఇజ్రాయెల్‌పై కొద్ది రోజుల్లో దాడి జరగడం ఖాయమని హెజ్‌బొల్లా వ్యవహారాలను అధ్యయనం చేసే అమల్ సాద్ అభిప్రాయపడ్డారు. గత బుధవారం బాలిస్టిక్ క్షిపణితో ఏకంగా టెల్ అవీవ్‌పైనే హెజ్‌బొల్లా దాడికి దిగడం దీనికి ఉదాహరణ అని ఆయన వ్యాఖ్యానించారు.



ఈ ఒక్క నైపుణ్యం ఉంటే మీకు తిరుగుండదు

మీరు ఎలాంటి నైపుణ్యాలు నేర్చుకోవాలనుకున్నా, ఏ రంగంలో స్థిరపడాలనుకున్నా అన్నింటికన్నా ముందు నేర్చుకోవాల్సిన శక్తిమంతమైన నైపుణ్యం ఒకటుంది. అదేంటంటే ఎలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనా, ఎన్ని అవాంతరాలు వచ్చినా మీ ప్రయత్నాలను ఆపకపోవడం. మీ పనులు ప్రణాళిక ప్రకారం సాగకపోయినా, మీ బృందసభ్యులు నిరుత్సాహంతో తప్పుకొంటున్నా మీరు మాత్రం వెనకడుగు వేయొద్దు. ప్రయత్నాలను ఆపేద్దామనే ఆలోచన వచ్చిందంటే మీలో ఎన్ని నైపుణ్యాలున్నా వృథానే.

– కీగెన్ హాడ్లీ, స్ట్రాటజిక్ స్టోరీ టెల్లర్

ఉగ్రవాదుల కాల్పుల్లో హెడ్ కానిస్టేబుల్ మృతి

అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌కు గాయాలు

జమ్ము: ఉగ్రవాదులతో జరిగిన పోరాటంలో ఓ హెడ్‌కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోగా.. అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్(ఏఎస్సై) గాయపడ్డారు. జమ్మూ-కశ్మీర్‌లోని కఠువా జిల్లాలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని కోగ్-మండ్లి గ్రామంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా గాలింపు చేపట్టాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ముష్కరులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని వెల్లడించారు. ఈ ఘటనలో ఓ హెడ్‌కానిస్టేబుల్ మృతిచెందగా. . ఏఎస్సై గాయపడ్డారని పేర్కొన్నారు.

కుల్గాం జిల్లాలో ఇద్దరు ముష్కరుల హతం

శ్రీనగర్: జమ్మూ-కశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఇద్దరు ముష్కరులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి. ఈ ఘటనలో ఓ అధికారి సహా ఐదుగురు భద్రతా సిబ్బంది కూడా గాయపడినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీతో

భాజపా సర్కారు ఖాయం: మోదీ



జమ్మూ: జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో శనివారం నిర్వహించిన తుదివిడత ఎన్నికల ప్రచారసభలో మోదీ మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లో మొదటిసారిగా భాజపా ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పూర్తి మెజారిటీతో అధికారంలోకి వస్తాం" అని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని అర్బన్ నక్సల్స్ ప్రభావితం చేస్తున్నారని ప్రధాన ప్రతిపక్షంపై మరోమారు విరుచుకుపడ్డారు. ఎన్సీ, పీడీపీ, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగానికి అతిపెద్ద శత్రువులని.. ఈ మూడు కుటుంబ పార్టీలను ప్రజలు మళ్లీ కోరుకోవడం లేదన్నారు. జమ్మూకశ్మీర్ ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని.. అవినీతి, ఉగ్రవాదం, వేర్పాటువాదం ఊసు లేని ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇక్కడి పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలని ఆశిస్తున్నారన్నారు. తొలి రెండు దశల్లో భారీ పోలింగు నమోదవడం దీనికి సూచికగా ప్రధాని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చిన నిర్ణయం తాత్కాలికమేనని, త్వరలో భాజపా సర్కారు ఈ ప్రాంత రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై మోదీ ధ్వజమెత్తారు. "2016లో ఇదే రోజున (సెప్టెంబరు 28) సర్జికల్ స్ట్రైక్ జరిగింది. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయగలిగిన సరికొత్త భారత్‌ను నాడు ప్రపంచమంతా చూసింది. ఈ దాడులపై కాంగ్రెస్ పాక్ భాషలో మాట్లాడి ఆధారాలు కోరింది" అని ప్రధాని విమర్శించారు.

అమరుల కుటుంబాలకు

రూ.2 కోట్లు

- రైతు సంక్షేమానికి కొత్తగా కమిషన్
- హరియాణాకు కాంగ్రెస్ మరిన్ని హామీలు

చండీగఢ్: హరియాణాకు చెందిన సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేయాల్సి వస్తే వారి కుటుంబాలకు రూ.2 కోట్ల చొప్పున పరిహారం ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. రైతు సంక్షేమానికి కొత్తగా ఒక కమిషన్‌ను నియమిస్తామని, వారికి డీజిల్‌ను రాయితీపై సరఫరా చేస్తామని తెలిపింది. శాసనసభ ఎన్నికల ప్రణాళికలో ఏడు గ్యారంటీలను ఇదివరకే పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ తాజాగా దానికి మరిన్ని చేర్చింది. హరియాణా పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్, శాసనసభ విపక్ష నేత భూపీందర్‌సింగ్ హుడ్డా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ తదితర నాయకులు శనివారం వీటిని విడుదల చేశారు. అన్ని వర్గాలతో చర్చించి, ఆర్థిక భారాన్ని గమనంలో తీసుకుని కొత్త హామీలు ఇస్తున్నట్లు వారు తెలిపారు. సాగు చట్టాల రద్దు కోసం పోరాటంలో అమరులైన రైతులకు స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది.

హరియాణా సంపదను భాజపా లాక్కొంది: రాహుల్

దిల్లీ: పదేళ్లుగా హరియాణా కష్టాల్లో ఉందని, త్వరలో అధికారంలోకి రానున్న తమ ప్రభుత్వం వాటిని తీర్చి ప్రజాకాంక్షలను నెరవేరుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల అదనపు మ్యానిఫెస్టో విడుదల అనంతరం శనివారం ఆయన 'ఎక్స్'లో భాజపాపై విమర్శలు గుప్పించారు. "హరియాణా ప్రజల కలల్ని, సంపదను, అధికారాన్ని భాజపా లాగేసుకుంది. యువత ఆశల్ని అగ్నివీర్ పథకం, నిరుద్యోగం; మహిళల స్వయం సమృద్ధిని ద్రవ్యోల్బణం దూరం చేశాయి. రైతుల హక్కుల్ని నల్ల చట్టాలు, చిన్న వ్యాపారస్థుల లాభాలను పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ దెబ్బతీశాయి" అని దుయ్యబట్టారు.

సమాజ హితమెరుగు.. బాధ్యతగా మెలుగు..!



పౌరభావంతో వ్యవహరిస్తే మేలు

న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

సమాజంలో అందరూ సుఖసంతోషాలతో జీవించేందుకు పౌరభావం (సివిక్‌సెన్స్) అవసరం. చట్టాలను అనుసరించడం, సమాజహితం కోరి నడుచుకోవడం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత, సహనశీలత, తదితరాలు. ఇవన్నీ పౌరభావంలోని ప్రధాన అంశాలు. వీటిని అవలంబిస్తే సమాజానికి మేలు జరుగుతుంది.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. పర్యావరణ సమతుల్యత కాపాడుకోలేకపోతే విపత్తులకు ఆస్కారం ఎక్కువ. జలవనరులు



కలుషితం కాకుండా చూసుకోవాలి. నీటి మార్గాలను ఆక్రమించి ఆటంకపరిస్తే ముంపు సమస్య మెండు. ఇటీవల విజయవాడ వరదలకు కారణం నీటి పరీవాహక ప్రాంతాలను ఆక్రమించడమే. దానిని నివారించడంలో ప్రజల బాధ్యత ఉంది. అలాగే జాతీయ అటవీ విధానం ప్రకారం 33శాతం అడవులు ఉండాలి. ప్రస్తుతం పల్నాడు జిల్లాలో 15 శాతం మాత్రమే అటవీ ప్రాంతం ఉంది. అంటే మొక్కలు నాటి సంరక్షించాల్సిన ఆవశ్యకత జిల్లాలో ఉంది. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు మొక్కలు నాటి సంరక్షించేలా అవగాహన పెంచాలి.

రహదారి నిబంధనలు పాటించాలి

రహదారి ప్రమాదాల నివారణకు ప్రభుత్వం నిబంధనలు అమలు చేస్తోంది. వాహనదారులు వాటిని తప్పనిసరిగా పాటించాలి లేకుంటే వారితో పాటు ఇతరులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. మితిమీరిన వేగంతో ప్రయాణించేటప్పుడు నియంత్రించలేక జరుగుతున్న ప్రమాదాలు కోకొల్లలు. జిల్లాలో ఏటా ప్రమాదాల బారిన పడి మృతి చెందే వారి సంఖ్య వందల్లో ఉంటోంది. ప్రమాదాల బారిన పడి గాయపడుతున్న వారూ అధికమే. అందరూ నిబంధనలను సక్రమంగా పాటిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు.

పరిసరాల పరిశుభ్రత..

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. స్థానిక సంస్థలు పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకున్నా ప్రజల భాగస్వామ్యం లేకపోతే ఫలితాలు రావు. ఇటీవల జిల్లాలో పిడుగురాళ్ల, కారంపూడి తదితర ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత కొరవడి వందలాది మంది వ్యాధుల బారిన పడ్డారు. నీటి కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురైనట్లు అధికారులు గుర్తించారు. ప్లాస్టిక్ నిషేధం అమలులో



ఉన్నా సంచుల వాడకం సాధారణంగా మారింది. అవి భూమిలో కలవని కారణంగా నీటి వనరులు భూమిలోకి ఇంకవు. పైగా భూగర్భజలాలను కలుషితం చేస్తాయి. నిర్దేశిత ప్రమాణంలో లేని ప్లాస్టిక్ సంచుల వినియోగానికి దూరంగా ఉండాలి.



గుట్కాల వంటివి నమిలి ఊయడంతో..



మన ఇంట్లో ఎలా ఉంటామో బహిరంగ ప్రదేశాల్లోనూ అలాగే ప్రవర్తించాలి. నలుగురు ఉన్న చోట ధూమపానం చేయడంతో వారికీ ఇబ్బందులు తప్పవు. ఎక్కడ పడితే అక్కడ ఉమ్మటం, గుట్కాలు, కిళ్లీలు నమిలి ఊయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారతాయి. ఉమ్మడం, తుమ్మడంతో వైరస్‌లు వ్యాప్తి చెందుతాయి. కొవిడ్ విపత్తుకు వైరస్‌ల వ్యాప్తి కారణమన్నది తెలిసిన నిజమే.

బహిరంగ మూత్ర విసర్జనతో దుర్వాసన

బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన సభ్యత లేని పనే కాకుండా పలు వ్యాధులకు కారణమవుతుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. సామాజిక మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నా వాటిని వినియోగించుకుండా వెలుపలే మూత్ర విసర్జన చేసే వారుంటారు. తద్వారా దుర్వాసన వ్యాపించడమే కాకుండా పరిసరాలు అపరిశుభ్రంగా మారతాయి. బస్టాండ్‌లు, రహదారుల్లో మహిళలు సంచరిస్తుంటారు. అది కొంత ఇబ్బందికరం. ఇతరులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించడం సరికాదు.

మద్యం మత్తులో వైకాపా కార్యకర్త వీరంగం

అడ్డుకున్న కానిస్టేబుల్‌పై దురుసు ప్రవర్తన

మాచవరం: అధికారం పోయినా కొంతమంది వైకాపా మూకల ఆగడాలు తగ్గడం లేదు. తాజాగా పల్నాడు జిల్లా మాచవరం మండలం రేగులగడ్డలో శనివారం వైకాపా కార్యకర్త బలగాని నాగేశ్వరరావు మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. పాత కక్షలు మనసులో పెట్టుకుని వైకాపా కార్యకర్త స్థానిక తెదేపా నేత షేక్ సైదావలితో వాగ్వాదానికి దిగాడు. ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడాడు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో ఏఎస్సై శేఖర్, కానిస్టేబుల్ పాండురంగారావు గ్రామానికి వెళ్లారు. గొడవ ఎందుకు చేస్తున్నావని వైకాపా కార్యకర్తను ప్రశ్నించారు. దీంతో అతడు కానిస్టేబుల్ చొక్కా పట్టుకొని తోసేశాడు. గ్రామస్థులు, నిందితుడి భార్య అడ్డు వెళ్లినా లెక్క పెట్టలేదు. విషయం తెలిసి ఎస్సై సతీష్ గ్రామానికి వెళ్లి నిందితుడిని స్టేషన్‌కు తరలించారు. సైదావలి ఫిర్యాదు మేరకు వైకాపా కార్యకర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



కానిస్టేబుల్ చొక్కా పట్టుకున్న వైకాపా కార్యకర్త

సిబ్బంది కొరత తీరేలా..

అక్రమాలు అరికట్టేలా..!

- ఎక్సైజ్‌శాఖ పునర్వ్యవస్థీకరణ
- మద్యం కొత్త విధానానికి ముందే ప్రభుత్వం చర్యలు

న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్, గణపవరం (నాదెండ్ల)

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్)ని ప్రభుత్వం రద్దు చేసి మాతృశాఖలో విలీనం చేస్తూ ఆమోదం తెలిపింది. మరో వైపు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి కొత్త ఎక్సైజ్ విధానం అమల్లోకి రానుంది. ఈలోగా అధికారులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో బదిలీ చేశారు. ఇందులో భాగంగా అబ్కారీ శాఖ సమర్థంగా పనిచేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. గత వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో ఆ శాఖలోని 70 శాతం సిబ్బందిని సెబ్‌కి కేటాయించింది. 30 శాతం అబ్కారీ శాఖలో ఉంచారు. ఈ రెండు శాఖల మధ్య సమన్వయం కుదర్చలేదు. నిబంధన లోపాలతో సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించలేని పరిస్థితులు రెండు విభాగాలు ఎదుర్కొన్నాయి. కూటమి ప్రభుత్వం కొత్త ఎక్సైజ్ విధానం అమల్లోకి తెచ్చే క్రమంలో మార్పునకు శ్రీకారం చుట్టింది.



ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న సిబ్బంది



నరసరావుపేటలోని కార్యాలయం వద్ద ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌గా మార్చిన బోర్డు

గతంలో తనిఖీ చేసే అధికారం లేకుండా..

ఇసుక అక్రమ రవాణా, గంజాయి, నాటుసారా, కల్తీ కల్లు, పన్ను చెల్లించని ఇతర రాష్ట్ర మద్యం, క్రికెట్ బెట్టింగ్, జూద క్రీడలు, కోడి పందేలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులు అరికట్టడం వీరి బాధ్యత. అంతిమంగా కేసుల నమోదు, సిబ్బంది పర్యవేక్షణ బాధ్యతను మాత్రం పోలీసుశాఖకు అప్పగించారు. ప్రధానంగా మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లోని బార్ దుకాణాల్లో పన్ను చెల్లించని ఇతర రాష్ట్రాల మద్యం విక్రయించారన్న ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్నా సెబ్ అధికారులు నేరుగా లోపలికి ప్రవేశించి తనిఖీ చేసే అధికారం లేకుండా చేశారు. తెలంగాణ, గోవా, హర్యానా రాష్ట్రాల నుంచి భారీగా జిల్లాలోకి అక్రమ మద్యం తీసుకొచ్చారు. అటువంటి వారిపై నేతల సిఫార్సుతో చర్యలు తీసుకోలేదన్న వాదనలు వినిపించాయి. ఇక ఇసుక అక్రమాలు బహిరంగమే. జిల్లాలో బెట్టింగ్ దెబ్బకు పలువురు దివాళా తీశారు. కొంతమంది యువకులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలున్నాయి. రొంపిచర్ల, దొండపాడు, అమరావతి ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా నిర్వహించారు. గంజాయి దందా యథేచ్ఛగా సాగింది. నిషేధిత పొగాకు ఉత్పత్తులు, మట్కా, లాటరీలకు అడ్డూ అదుపు లేదు. అసాంఘిక శక్తులపై అరకొర చర్యలు మినహా.. సెబ్ ఏర్పాటు లక్ష్యాన్ని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. తమ యంత్రాంగాన్ని నామమాత్రంగా కుర్చీలకే పరిమితం చేశారని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.

మాతృశాఖలో సెబ్ విలీనంతో ప్రధానంగా సిబ్బంది కొరత తీరనుంది. జిల్లాలో పది సెబ్ పోలీస్‌స్టేషన్లు ఇప్పటికే ఎక్సైజ్ శాఖ స్టేషన్లుగా మార్చేశారు. వీటితో పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్, దక్షిణ విజయపురి

పర్యవేక్షణ పెరగనుంది..

(నాగార్జున సాగర్), పొందుగుల, తంగెడ చెక్ పోస్టుల్లో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది సర్దుబాటుతో పర్యవేక్షణ పెరగనుంది. పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం, నాటుసారా అక్రమ రవాణా నిలువరించనున్నారు. గంజాయి, పన్ను చెల్లించని మద్యం, కల్తీ కల్లు, మత్తు పదార్థాలు అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం నుంచి జిల్లాలోకి రాకుండా గట్టి చర్యలు చేపట్టనున్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖలో సెబ్ విలీనంతో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సమష్టిగా నెరవేర్చేందుకు కృషి చేస్తామని ఆ శాఖ పూర్వపు జిల్లా అధికారి (ఈఎస్) ఖాజామోహిద్దీన్ తెలిపారు.

గదుల కొరత.. విద్యార్థులకు వెత

పెదపాలెం(అచ్చంపేట) : గత ప్రభుత్వ హయాంలో పెదపాలెం జడ్పీ పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనులు అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు వెతలు తప్పడం లేదు. పాఠశాలకు 2022-23లో రెండో దశ నాడు నేడు కింద రూ.25 లక్షల నిధులు కేటాయించారు. రెండు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది. అయితే తరగతి గదుల నిర్మాణం ప్రారంభించి, పునాది దశలోనే నిలిపేశారు. అనంతరం ఇక్కడ కేటాయించిన నిధుల్లో రూ.11 లక్షలు ఇతర పాఠశాలకు మళ్లించారు. జడ్పీ పాఠశాల ఆవరణలోని ప్రాథమిక పాఠశాలకు తలుపులు, కిటికీలు తదితర మరమ్మతులు చేపట్టారు. కిటికీలు ఏర్పాటు చేసినా.. తలుపులు అమర్చలేదు. దీంతో తరగతి గదులకు రక్షణ లేకుండా పోయింది. 2024 మార్చిలో మరో రూ.6 లక్షల నిధులు కేటాయించడంతో మరుగుదొడ్ల పనులు చేపట్టారు. ఉన్నత పాఠశాలకు 8 తరగతి గదులకుగాను ఏడు గదులు అరకొర సౌకర్యాలతో ఉన్నాయి. వంటగది, ప్రధానోపాధ్యాయుడి గది, స్టోర్ రూం, ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదిలోనే మధ్యాహ్న భోజనం సరకులు ఉంచారు. వరండాలో ప్రధానోపాధ్యాయుడు కుర్చీ వేసుకుని కూర్చోవాల్సి వస్తోంది. ఇక్కడ 197 మంది విద్యార్థులు ఉన్నారు. వెంటనే గదుల నిర్మాణం చేపట్టి, ఇతర మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు అజయ్‌కుమార్ మాట్లాడుతూ పనులు పూర్తి చేసేందుకు చొరవ చూపుతామన్నారు.



తరగతి గదిలోనే సామగ్రి



నిలిచిన తరగతి గదుల నిర్మాణం